RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | గురువారం, 18 జూన్, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 58 | పేజీలు: 8 | వెల : రూ.1




## పెళ్లిళ్ల సీజన్ స్టార్ట్.... వేలాది కళ్యాణాలు



## పాలేరు పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కేటీఆర్

### రాష్ట్రంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై కేటీఆర్ సంచలన కామెంట్స్

ఖమ్మం : రాష్ట్రంలో రెవెన్యూ పడిపోతా ఉంది, కానీ రెవెన్యూ మంత్రి అవినీతి సామ్రాజ్యం వందల వేల రెట్లు పెరిగిపోయింది. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుంది కానీ రాష్ట్ర ఆర్థిక మంత్రి డిప్యూటీ సీఎం భట్టి ఆదాయం, కమిషన్ దందాలు మాత్రం జోరుగా సాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. బాంబుల మంత్రి పొంగులేటి ఎంత సంపాదించాడంటే నోట్లు లెక్కపెట్టే మెషీన్లు కూడా అలసిపోతున్నాయి. రెండు సంవత్సరాల కింద ఈడి దాడి చేసిన ఇప్పటిదాకా దానిపైన కనీస ప్రకటన రాలేదు. ఆనాడు ఈడి దాడి చేసి పట్టుకున్న వందల కోట్ల రూపాయల పైన కనీసం ప్రకటన లేదు. పొంగులేటి ఈడి దాడి పైన బిజెపి కానీ కాంగ్రెస్ కానీ ఎందుకు మాట్లాడలేదు ఇన్ని రోజులు. బిజెపితో పొంగులేటికి ఉన్న లాలూచీ కారణంగానే ఈడీ ఆయన పైన కేసు పెట్టలేదు. తెలంగాణలో కోటి ఎకరాలు తెలంగాణ రాష్ట్రంలో వివాదస్పద జాబితాలో పెట్టి వాటిని దోచుకుంటున్నాడు. కోటి ఎకరాల పైన ఆంక్షలు పెట్టి ఆ భూములను బెదిరించి సెటిల్మెంట్లు చేయించుకుంటూ నికృష్టమైన పనులు చేస్తున్నాడు. రేవంత్ రెడ్డి దొంగ అయితే పొంగులేటి గజ దొంగ మాదిరిగా

(మిగతా 2వ పేజీలో)

# విద్యతోనే వికాసం

### ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ప్రారంభించిన సీఎం

### విద్యారంగానికి రూ.27 వేల కోట్ల వ్యయం చేస్తున్నట్లు వెల్లడి



హైదరాబాద్, జూన్ 17 : తెలంగాణ భవిష్యత్ పునర్నిర్మాణం అద్దాల మేడల్లో కాదని.. తరగతి గదుల్లోనే ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థులపై పెట్టేది ఖర్చు కాదని, రాష్ట్ర భవిష్యత్తు కోసం పెట్టే పెట్టుబడని తెలిపారు. విద్య ఒక్కటే జీవితాలను సమూలంగా మార్చగలదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు కూడా భవిష్యత్తులో ప్రధాని, ముఖ్యమంత్రి, ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, ఇంజినీర్లు, లాయర్లు, ప్రజాప్రతినిధులు కావచ్చని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవడాన్ని ఎవరూ చిన్నతనంగా భావించవద్దని సూచించారు. రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను బుధవారం ప్రారంభించిన సీఎం అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ పాఠశాల రాష్ట్రం మొత్తానికి స్ఫూర్తిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ. 27 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రపంచస్థాయి విద్యా సంస్థల వరకు పరిశీలించి విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి సమగ్ర నివేదిక అందించారని చెప్పారు. దాని ఆధారంగానే తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ల ఆలోచనకు రూపం ఇచ్చామని వివరించారు. నాణ్యమైన విద్య అందరికీ చేరాలన్న లక్ష్యంతో ఆరుట్ల గ్రామాన్ని ఎంచుకుని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ పాఠశాలలో ప్రవేశాల కోసం భారీ స్పందన రావడం సంతోషకరమని సీఎం పేర్కొన్నారు. 'నో అడ్మిషన్స్' బోర్డు పెట్టాల్సిన పరిస్థితి రావడం ఉపాధ్యాయుల కృషికి నిదర్శనమని అన్నారు. పాఠశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. నిజాం పాలన, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి వంటి మహనీయుల స్ఫూర్తి ఉన్న నేలపై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. వారి పోరాట స్ఫూర్తి ఇక్కడి విద్యార్థుల్లోనూ కనిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తన సొంత నియోజకవర్గంలో ఈ పాఠశాలను ప్రారంభించే అవకాశం ఉన్నప్పటికీ, ఆరుట్లను ఎంచుకోవడం వెనుక ఇదే కారణమని చెప్పారు. విద్యతో పాటు నైపుణ్యాలు కూడా అవసరమని సీఎం పేర్కొన్నారు. కేవలం చదువు మాత్రమే సరిపోదని, విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యాలు పెరగాలని అన్నారు. అందుకే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. అక్కడ శిక్షణ పొందిన యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని వెల్లడించారు. క్రీడల రంగంలోనూ తెలంగాణ మరింత ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఆరుట్ల విద్యార్థులు ఫుట్‌బాల్ అద్భుతంగా ఆడారని ప్రశంసించారు. క్రీడల్లో వెనుకబాటుతనాన్ని అధిగమించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రపంచ ప్రఖ్యాత ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీని హైదరాబాద్‌కు తీసుకువచ్చి యువ క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపాలని ప్రయత్నించినట్లు తెలిపారు. త్వరలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా ప్రారంభిస్తామని వెల్లడించారు. సమాజంలో కులవివక్షను తగ్గించే దిశగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను తీసుకొస్తున్నామని సీఎం చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారానే గ్రామీణ ప్రాంతాల్లోని మట్టిలో మాణిక్యాలను వెలికితీయాలని సంకల్పించామని పేర్కొన్నారు. విద్యార్థులకు అత్యుత్తమ వసతులు, నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. తరగతి గదులు, వసతి సౌకర్యాలు, ఇతర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో ముచ్చటించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

## తెలంగాణ ఇజ్జత్ తీయడమే సీఎం రేవంత్ పని: కవిత



గోదావరిఖని : "బాయిబాట"లో భాగంగా గోదావరిఖని 11 ఇంక్లైన్ కార్మికులతో టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత గేట్ మీటింగ్ జరిపారు. కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కవిత మాట్లాడుతూ ఈ ముఖ్యమంత్రి తెలంగాణ ఇజ్జత్ తీయటమే పనిగా పెట్టుకున్నాడు. అప్పులు పుడుతలేవంటాడు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫోన్ ఎత్తుత లేదని చెబుతాడు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఇంత బేలగా మాట్లాడతడా? అందుకే మన రాష్ట్రంపై పెత్తనం కోసం పక్క రాష్ట్రం నాయకులు కుట్ర చేస్తున్నారు. సింగరేణిలో కార్మికుల కష్టాలు తెలుసుకునేందుకు వస్తే మమ్మల్ని అడ్డుకుంటున్నారు. కార్మికులకు కనీస అవసరాలు తీర్చకుండా ప్రభుత్వం, ఆఫీసర్లు ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. సింగరేణిని కాపాడేందుకు బీజేపీ ఎక్కువ బొగ్గు బ్లాకులు కేటాయించాలి. అండర్ గ్రౌండ్ మైనింగ్ చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. కార్మికుల హక్కుల కోసం టీఆర్ఎస్, హెచ్ఎంఎస్ పోరాటం చేస్తుంది. కార్మికులను కలిసేందుకు వస్తే గేట్లు బంద్ పెట్టి అడ్డుకుంటున్నారు. ప్రతిపక్ష పార్టీలను సింగరేణి కార్మికులు కలవద్దా? కార్మికులకు ఏ పార్టీ వారితోనైనా మాట్లాడే హక్కు ఉంది. కానీ సింగరేణి యాజమాన్యం పోలీసులను తీసుకొచ్చి మమ్మల్ని అడ్డుకుంటున్నారని అన్నారు. అసలు సింగరేణి క్యాంపస్ లోకి పోలీసులే రావద్దు. కానీ వాళ్లను తీసుకొచ్చారంటే వీళ్లు ఎంత తప్పు చేసి ఉంటారు? ఇదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భట్టి, రాహుల్ గాంధీ కూడా ఎన్నికలకు ముందు సింగరేణి కార్మికులతో మీటింగ్ లు పెట్టలేదా? మీ మాటలు నమ్మి కోల్ బెల్ట్ ప్రాంతంలో కాంగ్రెస్ ను గెలిపించారు. కానీ మీరు గెలిచాక గ్లౌజ్ లు, షూస్, మెషీన్లు ఏదీ నాణ్యత లేకుండా అయిపోయింది. గనుల్లో కి వెళ్లే కార్మికులకు కనీసం ఆక్సిజన్ కూడా ఇవ్వలేని పరిస్థితి తీసుకొచ్చారు. ఏమైనా అడిగితే గత ప్రభుత్వం మీద నెట్టేసి డబ్బులు లేవు అంటున్నారు. సింగరేణి కార్మికులకు మాట ఇచ్చే ముందు ఇవ్వన్నీ మీకు తెలియవా? కనీసం నీళ్లు, గాలి ఇచ్చే సోయి కూడా లేదు. ప్రాథమిక సౌకర్యాలు కూడా ఇవ్వటం లేదు. సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువ కావటంతోనే చిన్న చిన్న సౌకర్యాలు కూడా ఇచ్చే పరిస్థితి లేకుండా పోయింది. వీటన్నింటినీ ప్రశ్నించాల్సిన

(మిగతా 2వ పేజీలో)

### అరుదైన వ్యాధితో బాధపడుతున్న అభిమాని నిరంజన్‌ను

## పరామర్శించిన పవన్ కళ్యాణ్

**జన్యుపరమైన అనారోగ్యంతో పోరాడుతున్న హనుమకొండకు చెందిన నిరంజన్**

**అభిమాని కోరికను గౌరవించి ఇంటికి వెళ్లి పరామర్శించిన ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి**

**ఆరోగ్య పరిస్థితిపై ఆరా.. తల్లిదండ్రులకు భరోసా.. వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష ఆర్థిక సాయం**

**నిరంజన్ ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ శ్రీ వెంకటేశ్వరస్వామి తీర్థప్రసాదాలు అందజేత**

**వరంగల్ భద్రకాళీ అమ్మవారికి ప్రత్యేక పూజలు**



వరంగల్ : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. అరుదైన డి.ఎన్.డి అనే జన్యుపరమైన వ్యాధితో బాధపడుతూ ఎదుగుదల లేని స్థితిలో, మంచానికే పరిమితం అయిన యువ అభిమాని కోరికను మన్నించి స్వయంగా అతని నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆర్థిక భరోసాతోపాటు భగవంతుని తీర్థప్రసాదాలు అందజేశారు. తెలంగాణ రాష్ట్రం హనుమకొండ పట్టణంలోని హనుమాన్ నగర్ కి చెందిన 17 ఏళ్ల నిరంజన్ అరుదైన వ్యాధితో పోరాడుతున్నాడు. తన చివరి కోరికగా పవన్ కళ్యాణ్ ని కలవాలని అభిలషించాడు. తెలంగాణ జనసేన నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి బుధవారం స్వయంగా నిరంజన్ ఇంటికి వెళ్లారు. అతన్ని దగ్గరకు తీసుకుని పరామర్శించారు. తల్లిదండ్రులు పొనుగోటి రాంగోపాల్, మతి మానసతో మాట్లాడి నిరంజన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యం ఎక్కడ చేయిస్తున్నారు? అతన్ని కాపాడుకోవడానికి ఏం చేయొచ్చు అన్న విషయాలపై ఆరా తీశారు. ధైర్యంగా ఉండాలని భగవంతుడి ఆశీస్సులు బాబుకి ఉంటాయని చెప్పి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం నింపారు. శ్రీ వెంకటేశ్వరస్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించి భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ. లక్ష ఆర్థిక సాయం అందజేశారు. నిరంజన్ ఆరోగ్యం కోసం వరంగల్ విఖ్యాత భద్రకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేకంగా పూజలు చేయిస్తానని తెలిపారు. ఇంట్లోకి వచ్చిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు లేవలేని స్థితిలో ఉన్న అభిమానిని చూసి చలించిపోయారు. అతని మంచంపై కూర్చుని ఆత్మీయంగా హత్తుకున్నారు. నుదిటిపై ముద్దు పెట్టి ఆప్యాయంగా పలకరించారు. నిరంజన్ ఆరోగ్యంగా ఉన్న సమయంలో పవన్ కళ్యాణ్ ని అనుకరిస్తూ చేసిన డాన్సుల తాలూకు వీడియోలు, ఫొటోలను తిలకించారు. అంతా తనని చోటా గబ్బర్ సింగ్ అని పిలుస్తారని నిరంజన్ చెప్పాడు. ఈ సందర్భంగా నిరంజన్ ఓ కుక్క పిల్ల బొమ్మ చూపి పెంచుకోవాలని ఉందని చెప్పగా, కొని పంపుతానని హామీ ఇచ్చారు. కుక్కను పెంచుకోవడానికి ఇంటి ఓనర్స్ అనుమతి కావాలని నిరంజన్ తండ్రి చెప్పగా, స్వయంగా ఆ ఇంటి ఓనర్స్ ని పిలిపించి మాట్లాడారు. నిరంజన్ తల్లిదండ్రులు వృత్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో కాకతీయ ఆసుపత్రి క్యాంటిన్లో పని చేసేవారమని చెప్పగా, వారి జీవనోపాధి మెరుగుపర్చేందుకు క్యాంటిన్ పెట్టించాలని జనసేన తెలంగాణ రాష్ట్ర నాయకులకి దిశానిర్దేశం చేశారు. నిరంజన్ పరామర్శ పూర్తయిన వెంటనే పవన్ కళ్యాణ్ గారు నేరుగా వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆలయానికి బయలుదేరి వెళ్లారు. పవన్ కళ్యాణ్ తోపాటు జనసేన పార్టీ తెలంగాణ ఇంఛార్జ్ శంకర్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, పార్టీ నాయకులు రాధారం రాజలింగం, ఆర్ కె సాగర్ తదితరులు ఉన్నారు.

### ఎవరినీ దానం అడగటం లేదు, రావాల్సిన లోన్ నిధులు ఇప్పించండి

### మెట్రో ఫేజ్2పై కిషన్ రెడ్డికి రేవంత్ రెడ్డి లేఖ



హైదరాబాద్, జూన్ 17 : హైదరాబాద్ మెట్రో ఫేజ్--2 విస్తరణకు అవసరమైన కేంద్రం అనుమతులతో పాటు ఐఆర్ఎఫ్‌సీ లోన్ విడుదలలో మరింత జాప్యం చేయవద్దని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని కోరారు. ఈ అంశంపై చర్చించేందుకు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ లేఖ రాశారు. తాము ఎవరినీ ఎలాంటి దానం అడగటం లేదని, ఐఆర్ఎఫ్సీ లోన్ విడుదల చేయించాలని కోరారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్--1

(మిగతా 2వ పేజీలో)



## జూలై 19 నుంచి బోనాలు

హైదరాబాద్, జూన్ 17, ( వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాల పండగ కు అంతా సిద్ధం అయింది. తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అయిన ఈ ఆషాఢ మాస బోనాల జాతరకు సంబంధించిన తేదీలను ఉత్సవ కమిటీ ప్రతినిధులు తాజాగా వెల్లడించారు. ఈ ఏడాది ఆషాఢమాస బోనాలు.. జూలై 19వ తేదీన గోల్కొండ జగదాంబ అమ్మవారికి తొలి బోనం సమర్పించడంతో

(మిగతా 2వ పేజీలో)

వాయిస్
గురువారం, 18 జూన్, 2026

# తెలంగాణ ఇజ్జత్ తీయడమే సీఎం రేవంత్ పని: కవిత



అవసరం ఉంది. నాది ప్రశ్నించే తత్వం. నేను 20 ఏళ్లుగా సింగరేణి కార్మికులతో కలిసి పనిచేస్తున్నా. తెలంగాణ ఉద్యమంలో అగ్గిరాజేసి రాష్ట్రం సాధించుకున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక కూడా కేసీఆర్ తో మాట్లాడి మీ కోసం పనిచేశా. ముఖ్యంగా డిపెండెంట్ ఉద్యోగాల కోసం నేను చేసిన పోరాటంతో 19 వేల ఉద్యోగాలు నడుచుకుంటూ వచ్చాయి. మహిళలకు సింగరేణిలో ఉద్యోగాలు వచ్చేలా చేశాం. నేను ఎప్పటికీ సింగరేణి బిడ్డనే. ఎక్కడున్న కార్మికుల కోసమే కొట్లాడుతా. సింగరేణి కార్మికులను ఆఫీసర్లు ఇబ్బంది పెడుతుండటం చాలా బాధాకరం. ఆఫీసర్లకే తమ హక్కులు కాపాడుకునేందుకు యూనియన్లు ఉన్నాయి. అలాంటిది కార్మికులకు తమ హక్కులు కాపాడుకోవటానికి యూనియన్లు ఉండొద్దా? కార్మికులను ఇబ్బంది పెట్టవద్దని...చిన్న వాటికే మెమో లు అంటూ పరేషాన్ చేయవద్దని రిక్వెస్ట్ చేస్తున్నా. వన్ విజన్ అన్నట్లుగా ఉండాలి. కానీ ఇక్కడ రెండు విజన్లు అన్నట్లుగా పనిచేస్తున్నారు. మీ కారణంగా మైన్ లో కార్మికులు సంతోషంగా లేరు. ఆఫీసర్లు మానవీయకోణంలో ఆలోచించాలి. డిజీల్ కుంభకోణంలో పైన ఉన్న పెద్దవాళ్లు చిన్న ఆఫీసర్లను ఇబ్బంది పెడితే రియాజ్ గారు నేనే వాళ్ల హక్కుల కోసం పోరాటం చేశాం. కార్మికుల హక్కులు, వారికిచ్చే సౌకర్యాలు, భద్రత కోసం ఆఫీసర్లే తమ పై అధికారులతో కొట్లాడాలి. ఈ కాంగ్రెస్ పార్టీ వాళ్లు మనల్ని రానివ్వొద్దని ప్రయత్నం చేస్తున్నారు. కానీ తల్లి కాంగ్రెస్ తోనే పోరాటం చేసి...తెలంగాణను సాధించుకున్నాం. ఇప్పుడున్న ఈ పిల్ల కాంగ్రెస్ ఎంత? ఈ ముఖ్యమంత్రి తెలంగాణ ఇజ్జత్ తీయటమే పనిగా పెట్టుకున్నాడు. ఢిల్లీకి అప్పు కోసం పోతే చెప్పులు ఎత్తుకుపోయే వాళ్లను చూసినట్లు చూస్తున్నారని అంటాడు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి తన ఫోన్ ఎత్తటం లేదని చెబుతాడు. మొన్నటికీ మొన్న నేను హిట్లర్ లాంటి వాడినంటూ గొప్పగా చెప్పుకుంటున్నాడు. అసలు ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఇంత బేలగా మాట్లాడుతాడా? ఆయన బేలా మాటల కారణంగానే ఆంధ్రాలో ఉండే నాయకులు మనపై పెత్తనం చెలాయించేందుకు మళ్లీ కుట్రలు చేస్తున్నారు. తెలంగాణ ఏర్పాటు చేస్తే 11రోజులు అన్నం తినలేదన్న పవన్ కళ్యాణ్ మళ్లీ తెలంగాణలో రాజకీయాలు చేస్తాడంట. వాళ్లను మనం అడ్డుకుంటున్నామంట. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి, ఈ పవన్ కళ్యాణ్ వారంలో మూడు రోజులు హైదరాబాద్ లోనే ఉంటున్నారు. మన ముఖ్యమంత్రి బేలగా మాట్లాడుతుంటే పక్క రాష్ట్రం వాళ్లు పెత్తనం కోసం వస్తున్నారు. అందుకే మన సంపద మనం కాపాడుకునేందుకు మనమంతా మేలుకోవాలి. కేంద్రంలో ఉన్న బీజేపీ సర్కార్ సింగరేణికి కొత్త బ్లాక్ లు ఇవ్వాలి. ఈ రాష్ట్ర ప్రభుత్వం మూసుకుపోతున్న అండర్ గ్రౌండ్ మైనింగ్ ను తెరవాలని అన్నారు. బొగ్గు బ్లాక్ లలో షాఫ్ట్ వేస్తే అవి ఇంకొక 50 ఏళ్ల వరకు నడుస్తాయి. ఓపెన్ కాస్ట్ మైనింగ్ అంటే కుదరదు. అండర్ గ్రౌండ్ మైనింగ్ చేయాల్సిందే. అండర్ గ్రౌండ్ మైనింగ్ కారణంగా పర్యావరణ పరిరక్షణతో పాటు వేలాది మందికి ఉపాధి దొరుకుతుంది. సింగరేణి కార్మికులకు కష్టాలపై మాట్లాడాల్సిన ఏఐటీయూసీ మౌనంగా ఉంది. సింగరేణి డబ్బులతో నిర్మించిన మెడికల్ కాలేజ్ లో 25 శాతం సీట్లు కార్మికుల పిల్లలకు ఇవ్వాలి. కానీ ఐదు శాతం కూడా ఇవ్వటం లేదు. దీనిపై ఏఐటీయూసీ నేతలు మాట్లాడటం లేదు. సింగరేణి కార్మికుల పిల్లలు చదువుకునేందుకు మంచి స్కూల్స్ ఏర్పాటు చేయాలి. సింగరేణిని కాపాడటమే మా ప్రథమ కర్తవ్యం. మా ట్రేడ్ యూనియన్ హెచ్ఎంఎస్. రకరకాల కారణాలతో నేను కొత్తగా పార్టీ పెట్టాల్సి వచ్చింది. మా పార్టీకి మీ ఆశీర్వాదం కావాలని బాయిబాట కార్యక్రమం ద్వారా ఇక్కడకు వచ్చాను. నేను కష్టాల్లో ఉన్నప్పుడు మీ మద్దతు కావాలని వచ్చాను. మీరు కష్టంలో ఉన్నప్పుడు నేను మీకోసం పోరాటం చేస్తాను. మిమ్మల్ని ఆఫీసర్లు ఇబ్బంది పెడితే ఒక్క ఫోన్ చేయండి. మేము వచ్చి మీకోసం పోరాటం చేస్తామని అన్నారు.

# కాంగ్రెస్‌లో కోల్డ్ వార్...



హైదరాబాద్, జూన్ 17, ( వాయిస్ టుడే) : తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలో అంతర్గత పరిణామాలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన తరుణంలో.. కీలక నేతల మధ్య అభిప్రాయ బేధాలు ఒక్కొక్కటిగా బహిర్గతమవుతున్నాయి. ఇటీవల మాజీ మంత్రి షబ్బీర్ అలీ చేసిన వ్యాఖ్యల దుమారం పూర్తిగా చల్లారకముందే.. తాజాగా తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో చేసిన 'హిట్లర్' వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ బహిరంగంగానే అసమ్మతి వ్యక్తం చేయడం ఇప్పుడు రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.. పీసీసీ చీఫ్ క్లారిటీ ఇటీవల ఒక ప్రైవేట్ న్యూస్ ఛానల్ నిర్వహించిన టాక్ షోలో పాల్గొన్న మహేష్ కుమార్ గౌడ్‌కు ఒక ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది. గతంలో బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పాలనలో కొన్నిసార్లు హిట్లర్ లాంటి కఠిన నిర్ణయాలు కూడా అవసరమనే కోణంలో వ్యాఖ్యానించారు. దీనిపై యాంకర్ ప్రశ్నించగా పీసీసీ చీఫ్ ఏమాత్రం సంకోచించకుండా తన అసంతృప్తిని బయటపెట్టారు. "సీఎం రేవంత్ రెడ్డి చేసిన హిట్లర్ వ్యాఖ్యలతో నేను ఏకీభవించను. అది పూర్తిగా ఆయన వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. హిట్లర్‌ను ప్రపంచవ్యాప్తంగా ఒక క్రూరమైన నియంతగా.. విలన్‌గా భావిస్తారు. అలాంటి వ్యక్తిని ఎవరూ ఆదర్శంగా తీసుకోలేరు.. ఆయన చర్యలను సమర్థించలేం" అని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. అంతేకాదు ఈ అంశంపై ఢిల్లీలోని కాంగ్రెస్ అధిష్టాన వర్గాల్లో కూడా అంతర్గతంగా చర్చ జరిగినట్లు ఆయన వెల్లడించడం విశేషం. గాంధీ సిద్ధాంతాలను నమ్మే కాంగ్రెస్ పార్టీలో ఇలా నియంతల ప్రస్తావన రావడం సరికాదనే భావన ఆయన మాటల్లో వ్యక్తమైంది. హైడ్రా చర్యలపై కీలక వ్యాఖ్యలు ఇదే ఇంటర్వ్యూలో హైదరాబాద్‌లో సంచలనం సృష్టిస్తున్న హైడ్రా పనితీరుపై కూడా మహేష్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నగరంలో చెరువుల పరిరక్షణకు.. అక్రమ నిర్మాణాల తొలగింపునకు హైడ్రా చర్యలు అవసరమేనని ఆయన అంగీకరించారు. అయితే అదే సమయంలో బాధితుల పక్షాన నిలబడతానని హామీ ఇచ్చారు. హైడ్రా చర్యల వల్ల పేదలకు లేదా ఎవరికైనా అన్యాయం జరిగిందని తన వద్దకు వస్తే, వారికి ఖచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు. కొన్ని సందర్భాల్లో క్షేత్రస్థాయిలో అధికారుల తొందరపాటు చర్యల వల్ల తప్పులు జరిగి ఉండవచ్చని.. అలాంటి వాటిని సరిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారుప్రతిపక్షాల విమర్శలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయానికి భిన్నంగా రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి లాంటి పీసీసీ చీఫ్ బహిరంగంగా స్పందించడం ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. దీనిని ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నేతలు అస్త్రంగా మార్చుకున్నారు. "ముఖ్యమంత్రి వైఖరి పార్టీ నేతలకే నచ్చడం లేదనడానికి ఇదే నిదర్శనం" అని గులాబీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. మరోవైపు ఇటీవల కొన్ని మీడియా సంస్థల్లో తనపై వచ్చిన నెగెటివ్ కథనాల వెనుక కాంగ్రెస్ పార్టీలోని కొందరు కీలక నేతల హస్తం ఉందనే అనుమానంతో పీసీసీ చీఫ్ అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. అప్పటి నుంచి ఆయన కొందరు ముఖ్య నేతలతో కాస్త దూరంగానే ఉంటున్నారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో సాగుతోంది. మొత్తానికి షబ్బీర్ అలీ వ్యాఖ్యల వివాదం.. పీసీసీ చీఫ్‌పై మీడియా కథనాలు.. ఇప్పుడు రేవంత్ వ్యాఖ్యలపై మహేష్ కుమార్ గౌడ్ ఓపెన్ స్టేట్‌మెంట్స్.. ఇవన్నీ తెలంగాణ కాంగ్రెస్‌లో 'కోల్డ్ వార్' నడుస్తోందనే అనుమానాలకు బలం చేకూరుస్తున్నాయి. ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో ఎలాంటి రాజకీయ మలుపులు తిరుగుతాయో చూడాలి




### న్యాయమూర్తుల నియామకాలు..

## తెరపైకి మళ్లీ స్థానికత అంశం

**హైకోర్టు జడ్జీల నియామకాల్లో స్థానికులకే అవకాశం ఇవ్వాలని డిమాండ్**

**హైకోర్టు వద్ద ధర్నా చేపట్టిన తెలంగాణ న్యాయవాదులు**

**స్థానికేతరుల పేర్లను పరిశీలించవద్దంటూ ఏకగ్రీవ తీర్మానం**

**ఏపీకి చెందిన న్యాయవాదుల పేర్లు పరిశీలనలో ఉన్నాయని ఆందోళన**

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తుల నియామకాల్లో స్థానిక న్యాయవాదులకే ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ (ుఎజూూా) నిరసన చేపట్టింది. ఇందులో భాగంగా బుధవారం హైకోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు ధర్నా నిర్వహించారు. న్యాయమూర్తుల పోస్టుల కోసం స్థానికేతరుల పేర్లను పరిశీలించడాన్ని నిరసిస్తూ ఈ ఆందోళన చేపట్టారు. గత నెల 15న జరిగిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు న్యాయవాదులు వెల్లడించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, భవిష్యత్తులో చేపట్టే న్యాయమూర్తుల నియామకాలకు కేవలం తెలంగాణకు చెందిన వారి పేర్లనే సిఫార్సు చేయాలని సుప్రీంకోర్టు, హైకోర్టు కొలీజియంలను కోరారు. ఈ అంశంపై కేంద్ర న్యాయశాఖ మంత్రి, తెలంగాణ ముఖ్యమంత్రి, గవర్నర్ వంటి రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్నవారికి వినతిపత్రాలు సమర్పించాలని నిర్ణయించినట్లు తెలిపారు. న్యాయమూర్తుల నియామకం కోసం పరిశీలిస్తున్న జాబితాలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన న్యాయవాదుల పేర్లు ఉన్నాయనే సమాచారంతో ఈ నిరసన వెల్లువెత్తింది. సామాజిక న్యాయం పాటించాలన్నా, ప్రాంతీయ ప్రాతినిధ్యం కల్పించాలన్నా తెలంగాణ మూలాలు ఉన్నవారినే న్యాయమూర్తులుగా నియమించాలని వారు వాదిస్తున్నారు. రాష్ట్ర విభజన జరిగినప్పటి నుంచి ఈ డిమాండ్ పలుమార్లు తెరపైకి వస్తున్న విషయం తెలిసిందే.



## పెళ్లిళ్ల సీజన్ స్టార్ట్....వేలాది కళ్యాణాలు...

హైదరాబాద్, జూన్ 17, ( వాయిస్ టుడే) : అధిక జ్యేష్ఠ మాసం కారణంగా నిలిచిపోయిన శుభకార్యాలకు బ్రేక్ పడింది. నిజ జ్యేష్ఠ శుద్ధ పాడ్యమి తిథి ప్రారంభం కావడంతో, జులై 12వ తేదీ వరకు వరుసగా అత్యంత బలమైన సుముహూర్తాలు ఉన్నాయని ప్రముఖ వేద పండితులు స్పష్టం చేస్తున్నారు. ఈ సుదీర్ఘ విరామం తర్వాత వస్తున్న ముహూర్తాలు కావడంతో ప్రతీ రోజూ ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ముహూర్తాల సీజన్ జూన్ నెల రెండో సగం నుంచి ప్రారంభమై, జులై రెండో వారం వరకు నాన్–స్టాప్‌గా సాగనుంది. వేద పండితుల పంచాంగ గణనం ప్రకారం జూన్ నెలలో అత్యధికంగా ముహూర్తాలు అందుబాటులో ఉన్నాయి. జూన్ 16, 17, 19, 20, 21, 22, 24, 25, 26, 27, 28 తేదీల్లో వరుసగా కల్యాణ ఘడియలు ఉన్నాయి. అలాగే జులై నెల ప్రారంభంలోనూ మంచి రోజులు కుదిరాయి. జులై 1, 6, 7, 9, 10, 11 తేదీల్లో వివాహాలు నిశ్చయించుకోవడానికి, లగ్న పత్రికలు రాసుకోవడానికి అత్యంత అనుకూలమైన రోజులుగా పండితులు నిర్ణయించారు.కేవలం పెళ్లిళ్లే కాదు.. గృహప్రవేశాలు, శంకుస్థాపనలకూ ఇదే మంచి సమయంఈ ముహూర్తాల సీజన్ కేవలం వివాహాలకే పరిమితం కావడం లేదు. కొత్త ఇళ్లలోకి అడుగుపెట్టేందుకు చూస్తున్న వారికి నూతన గృహ ప్రవేశాలు చేయడానికి, కొత్త వ్యాపారాలు లేదా నూతన కట్టడాలకు శంకుస్థాపనలు నిర్వహించడానికి ఈ కాలం అత్యంత శ్రేష్ఠమైనదిగా భావిస్తున్నారు. అంతేకాకుండా, పలు ప్రాంతాల్లోని ఆలయాల్లో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు, ప్రతిష్ఠాత్మక ఆధ్యాత్మిక కార్యక్రమాలను కూడా ఇదే కాలంలో భారీ ఎత్తున చేపట్టేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. దీంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక, మంగళకర వాతావరణం నెలకొంది.వరుస ముహూర్తాల నేపథ్యంలో మార్కెట్లలో వ్యాపారాలు ఒక్కసారిగా జోరందుకున్నాయి. పెళ్లి సంబంధాలు కుదుర్చుకున్న వారు రెండు, మూడు నెలల ముందే అప్రమత్తమై కల్యాణ మండపాలను బుక్ చేసుకోవడంతో ప్రస్తుతం ఎక్కడా చూసినా మండపాల కొరత కనిపిస్తోంది. ఇటు బంగారు ఆభరణాల దుకాణాలు, కొత్త వస్త్రాల షోరూమ్‌లు, పూజా సామాగ్రి విక్రయ కేంద్రాలు కస్టమర్లతో కిటకిటలాడుతున్నాయి. మరోవైపు డిజిటల్ మీడియా యుగంలో ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలకు, ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ టీమ్‌లకు డిమాండ్ భారీగా పెరిగింది. పెళ్లి వాయిద్యాల కళాకారులు, క్యాటరింగ్ నిర్వాహకులకు చేతినిండా పని దొరకడంతో ఈ సీజన్ అందరి జీవితాల్లోనూ ఆర్థికంగా కొత్త వెలుగులు నింపుతోంది. దాదాపు నెల రోజుల పాటు సాగనున్న ఈ మంగళకర సీజన్ స్థానిక ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఊపునిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.



## జూలై 19 నుంచి బోనాలు

ఈ ఉత్సవాలు అధికారికంగా మొదలు కానున్నాయి. దాదాపు నెల రోజుల పాటు హైదరాబాద్ నగరం మొత్తం జరగనున్న ఈ బోనాల పండగ.. ఆగస్ట్ 10వ తేదీ వరకు అంగరంగ వైభవంగా కొనసాగుతాయని తెలిపారు.ఆషాఢ మాసం ప్రారంభాన్ని పురస్కరించుకుని జూలై 19వ తేదీన చారిత్రక గోల్కొండ కోటలో జగదాంబ అమ్మవారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తొలి బోనం సమర్పించనున్నారు. ఇక అదే రోజున హైదరాబాద్ నగరంలోని పలు ప్రధాన ఆలయాల్లో ఘటాల ఊరేగింపు అంగరంగ వైభవంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో పలు కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. అప్పటి నుంచి ప్రతీ ఆదివారం, గురువారాల్లో అమ్మవారికి నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక పూజలు, బోనాలు సమర్పించనున్నారు.ఈ బోనాల ఉత్సవాల్లో అతి కీలక ఘట్టాలు ఆగస్ట్ తొలి వారంలో జరగనున్నాయి. ఆగస్ట్ 2వ తేదీ ఆదివారం రోజున లష్కర్ (సికింద్రాబాద్) ఉజ్జయిని మహంకాళి అమ్మవారితోపాటు ప్రధాన ఆలయాల్లో అమ్మవారికి భక్తులు భారీ ఎత్తున బోనాలను సమర్పించనున్నారు. ఆగస్ట్ 3వ తేదీ సోమవారం రోజున సికింద్రాబాద్ మహంకాళి ఆలయంలో పవిత్ర రంగం (భవిష్యవాణి) కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆ తర్వాత అంబారీపై అమ్మవారిని సాగనంపే ఊరేగింపు కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా చేపట్టనున్నారు.గోల్కొండ జగదాంబ అమ్మవారికి తొలి బోనంతో ప్రారంభం కానున్న ఈ బోనాల జాతర.. ఆ తర్వాత లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారు.. పాతబస్తీలోని ఉమ్మడి దేవాలయాల ఉత్సవాలతో ముగియనుంది. ఆగస్ట్ 10వ తేదీన ఉమ్మడి దేవాలయాల ఘటాల సామూహిక ఊరేగింపు.. గజరాజుపై అమ్మవారి శోభాయాత్రతో ఈ సంవత్సరం ఆషాఢ బోనాల జాతర ముగియనుంది.ఇక రాష్ట్ర పండగ అయిన ఈ బోనాల పండుగను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు తెలంగాణ సర్కార్ ఇప్పటికే ముందస్తు ఏర్పాట్లు చేస్తోంది. నగరంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జీహెచ్ఎంసీ, జలమండలి, పోలీస్, విద్యుత్ సహా అన్ని శాఖల సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు, భారీ బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు.

## పాలేరు పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కేటీఆర్

దోచుకుంటున్నాడని ఆరోపించారు. పొంగులేటి డైలాగులు, అహంకారం ప్రజలందరూ చూశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బిసి మంత్రులు కొండా సురేఖ ని మాట్లాడనియ్యకుండా మైక్ కట్ చేశారు. పక్కన ఉన్న మరో బీసీ మంత్రి వాకిటి శ్రీహరి మీద కాగితాలు విసిరేశారు. ఎంత అహంకారం కాకుంటే తోటి మంత్రులతో అంత అహంకారంగా ప్రవర్తిస్తాడు. బిసి మంత్రులు కూడా పొంగులేటి మాదిరే ప్రజలతో ఎనుకోబడ్డ వారు అని గుర్తుంచుకోవాలి. అధికారులను పట్టుకొని సెన్సు ఉందా అని అహంకారంతో పొంగులేటి మాట్లాడుతున్నాడు. ఈరోజు నేను అడుగుతున్నాను నీకు సెన్సు ఉందా పొంగులేటి. ఇష్టానుసారంగా దోచుకోవడానికి, అక్రమ మైనింగ్ చేయడానికి నీ కుమారుడిని అడ్డుపెట్టుకొని వట్టి నాగులపల్లిలో గజదొంగల భూములు దోచుకోవడానికి నీకు సెన్సు ఉందా అని అడుగుతున్నారు. వట్టి నాగులపల్లిలో పదుల ఎకరాల పైన మీ కొడుకు మరియు కిరాయి మూకలు పంపి వాళ్లపై దాడి చేసింది వాస్తవం కాదా? నీ కొడుకు పైన పోలీస్ కేసు నమోదు చేస్తే ట్రాన్స్ఫర్ చేసింది వాస్తవం కాదా? నీ అన్యాయాలు, అక్రమాలు అహంకారం ప్రజలు చూడట్లేదు అనుకుంటున్నావా? అందుకే పాలేరులో ఎప్పుడు ఎన్నిక వచ్చినా గులాబీ జెండా మాత్రమే ఎగురుతుంది. హౌసింగ్ మంత్రిగా 20 లక్షల ఇండ్లు కడితేనే ఓట్లు అడుగుతా అన్నావు కదా ఆ మాట మీద నిలబడే సత్తా ఉన్నదా అని నిలదీసారు.

## ఎవరినీ దానం అడగటం లేదు, రావాల్సిన లోన్ నిధులు ఇప్పించండి

మూడు కారిడార్లలో మొత్తం 69 కిలోమీటర్ల మేర ప్రయాణికులకు సేవలు అందుతున్నాయి. ప్రస్తుతం పెరిగిన జనాభా, నగర విస్తరణకు అనుగుణంగా మెట్రో నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఫేజ్--2 ప్రతిపాదనలను కేంద్రానికి సమర్పించింది. సుమారు ?38,595 కోట్ల అంచనా వ్యయంతో, మొత్తం 7 కారిడార్లు, 122.9 కిలోమీటర్ల మార్గానికి ఈ ప్రతిపాదనలు ఇచ్చింది. మెట్రో ఫేజ్--1 ప్రైవేటు నిర్వహణలో ఉండటం, హైదరాబాద్ మెట్రో ఫేజ్--2 వేరే విధానంలో అమలు చేయటంపై కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ తెలిపిన అభ్యంతరాలను తెలంగాణ ప్రభుత్వం స్వీకరించిందని సీఎం రేవంత్ రెడ్డి ఈ లేఖలో వివరించారు. మొత్తం హైదరాబాద్ మెట్రో వ్యవస్థ ఒకే నెట్ వర్క్‌గా నడిచేందుకు వీలుగా ఫేజ్--1ను స్వాధీనం చేసుకోవాలని అసాధారణ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్--1 స్వాధీనం ప్రక్రియలో ఈక్విటీ కొనుగోలుకు 1,461.47 కోట్లు రూపాయలు, ప్రాజెక్టు అప్పుల రీఫైనాన్సింగ్‌కు 13,538.53 కోట్ల రూపాయలు కలిపి మొత్తం 15,000 కోట్ల రూపాయల లావాదేవీలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారుల కమిటీ ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించింది. ఈ కమిటీకి కేంద్ర ప్రభుత్వం తరఫున యూపీఎంఆర్‌సీఎల్ ఎండీ సుశీల్‌కుమార్‌ను సభ్యుడిగా నామినేట్ చేసినట్లు పేర్కొన్నారు. ఐఆర్ఎఫ్‌సీ ప్రాజెక్టును పూర్తిగా పరిశీలించి, డ్యూ డిలిజెన్స్ పూర్తి చేసి లోన్ మంజూరుకు ఒప్పందం చేసింది. తెలంగాణ ప్రభుత్వం అందుకు ప్రభుత్వ గ్యారంటీ ఇచ్చినట్లు గుర్తుచేశారు. ఆర్బీఐ ద్వారా డైరెక్ట్ డెబిట్‌కు అంగీకరించింది. ఐఆర్ఎఫ్‌సీ షరతుల ప్రకారం మొదటి విడత నిధుల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం 84.32 కోట్ల రూపాయల అప్‌ఫ్రంట్ ఫీజు చెల్లించింది. ఈక్విటీ 1,461.47 కోట్లు ఇప్పటికే ఎస్క్రో ఖాతాలో జమ చేసింది. ఈ ఒప్పందాలన్నీ పూర్తయ్యాక, అన్ని కండీషన్లు నెరవేర్చాక, జూన్ 15, 2026న రావాల్సిన మొదటి విడత లోన్ విడుదల కాలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎవరినీ ఎలాంటి దానం అడగటం లేదని, కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఒప్పందం ప్రకారం ఐఆర్ఎఫ్సీ లోన్ విడుదల చేయించాలని లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ నుంచి కేంద్రంలో మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఈ విషయంలో బాధ్యత తీసుకోవాలని, ఐఆర్ఎఫ్‌సీ ద్వారా మంజూరైన లోన్ విడుదలయ్యేలా చూడాలని కోరారు. మెట్రో ఫేజ్2ను కేంద్రం--రాష్ట్రం 50:50 జాయింట్ వెంచర్‌గా ఆమోదించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోందని సీఎం రేవంత్ రెడ్డి ఈ లేఖలో ప్రస్తావించారు.

**సొంత వనరులు, లోన్స్ ద్వారా ఫేజ్ 2 పనులు..**

ఒకవేళ అనుమతులు ఆలస్యమైతే తెలంగాణ ప్రభుత్వం తన సొంత వనరులు, సంస్థాగత రుణాల ద్వారా హైదరాబాద్ మెట్రో ఫేజ్--2ను ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉందన్నారు. కేంద్రం నుంచి అందుకు అవసరమైన ముందస్తు అనుమతులను ఆలస్యం లేకుండా ఇప్పించాలని కోరారు. ఈ సమస్య పరిష్కారానికి రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో త్వరగా సమావేశం ఏర్పాటు చేయాలని కిషన్‌రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. సంబంధిత ఒప్పందాలు, ఆధార పత్రాలతో తాను అధికారులతో కలిసి ఆ సమావేశానికి హాజరై వివరణ ఇవ్వడానికి తాము సిద్ధమేనని స్పష్టం చేశారు.




# మున్నూరు కాపు ట్రస్ట్ భవనానికి రూ.5 కోట్లు

## - బీసీల ఐక్యతకు మంత్రి పొన్నం పిలుపు

### బీసీల హక్కుల కోసం పోరాటం ఆగొద్దు

### మున్నూరు కాపుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది




హైదరాబాద్, జూన్ 18 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తమరావు పటేల్ అధ్యక్షతన రవీంద్రభారతిలో నిర్వహించిన "మున్నూరు కాపు ముద్దుబిడ్డల సన్మాన మహోత్సవం" ఘనంగా జరిగింది. తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతరావు, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, వైస్ చైర్మన్‌గా అల్లం భాస్కర్ నియామకం పొందిన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. మున్నూరు కాపు ట్రస్ట్ భవన నిర్మాణానికి తొలి విడతగా రూ.5 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రకటనతో సభలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, బీసీ కులాల ఆత్మగౌరవ భవనాల కోసం గత ప్రభుత్వం భూములు కేటాయించడం అభినందనీయమని, ఆ భూములపై భవనాల నిర్మాణానికి అవసరమైన నిధులను ప్రస్తుత ప్రభుత్వం అందిస్తోందన్నారు. చరిత్రను మరచిపోతే వర్తమానాన్ని కొనసాగించలేమని, భవిష్యత్తును నిర్మించలేమని పేర్కొన్నారు. ప్రభుత్వాలు ఏవైనా బీసీల హక్కుల సాధన కోసం పోరాటం ఆగకూడదని, రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ కులాలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బీసీల సామాజిక, రాజకీయ, ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని, మున్నూరు కాపుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు మాట్లాడుతూ, బీసీల అభ్యున్నతికి విద్యే ప్రధాన ఆయుధమన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను గుర్తు చేస్తూ బీసీ యువత విద్య, ఉద్యోగాలు, రాజకీయాలు, వైద్యం సహా అన్ని రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. బీసీల హక్కుల కోసం ఎలాంటి పరిస్థితుల్లోనైనా పోరాడుతామని, మున్నూరు కాపులు పార్టీలకు అతీతంగా ఒకే వేదికపైకి రావాలని పిలుపునిచ్చారు. మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ, అనేక ఏళ్ల పోరాట ఫలితంగానే మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందన్నారు. కార్పొరేషన్‌కు తగిన నిధులు కేటాయించి కులాభివృద్ధికి మరింత సహకారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మున్నూరు కాపు ట్రస్ట్ భవనానికి నిధులు మంజూరు చేయడం సమాజ అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, ట్రస్ట్ బోర్డు సభ్యులు గాలి అనిల్ కుమార్, రమేష్ హజారి,కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేంతేందర్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ రుద్ర సంతోష్,సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య, కోశాధికారి కాచం సత్యనారాయణ, నిర్వాహకులు అధికార ప్రతినిధి మంగళహారపు లక్ష్మణ్, ఇస్సాంపల్లి వెంకన్న , తదితరులతో పాటు రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి వచ్చిన మున్నూరు కాపు సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మున్నూరు కాపు సమాజం ఐక్యత, అభివృద్ధి, రాజకీయ సాధికారత దిశగా ఈ సన్మాన మహోత్సవం ఒక కీలక వేదికగా నిలిచిందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన మున్నూరు కాపు బంధువులు సభను విజయవంతం చేశారు.







## కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ & కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి



కుత్బుల్లాపూర్ జూన్ 17(వాయిస్ టుడే): మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ & కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. వారి సేవలు సమాజానికి మరింతగా అందాలని కోరుతూ శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కావలి గణేష్, నర్సింహా రెడ్డి, గంట శివా రెడ్డి, గజ , లింగం గౌడ్, నిఖిల్ రెడ్డి, పృథ్వి ,మరియు టీమ్ బి కే ఆర్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ పోచమ్మతల్లి భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



కుత్బుల్లాపూర్, జూన్ 17(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ శంభీపూర్ లోని పోచమ్మతల్లి నూతన ఆలయ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోచమ్మ తల్లి నూతన ఆలయ భూమి పూజా కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకరి రమేష్, సంగొల్ల రమేష్, మల్లేష్, జాజుల కిషన్, యాదయ్య, జీతయ్య, శ్రీనివాస్ పెద్ద మల్లేష్ చిన్న మల్లేష్, చిన్న యాదయ్య, శివమణికాంత్, మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదకర స్థితిలో గుంత ఆదమరిస్తే అంతే!

ప్రమాద హెచ్చరిక బోర్డు శూన్యం.

పట్టించుకోని నాదులే లేరు.

GHMC మునిసిపల్ అధికారుల పర్యవేక్షణ కరువు.

ప్రమాదం జరిగితే తప్ప ఇలాంటివి మీ దృష్టికి రావా.?

వాయిస్ టుడే న్యూస్, జూన్ 17 మేడిపల్లి : వివరాల్లోకి వెళితే చెంగిచెర్ల క్రాస్ నుండి వరంగల్ హైవే వెళ్లేదారిలో బంధన్ సానిటరీ టైల్స్ బిల్డింగ్ సమీపంలో పిల్లర్ నెంబర్ 127,128 దగ్గర రోడ్డు మధ్యలో ఉన్న కాలువ పై వేసిన పై కప్పు విరిగిపోవడంతో గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ఎన్ హెచ్ 163 వరంగల్ హైవే పై గుంత ఏర్పడి పైకప్పు లేక 20 రోజులు కావస్తున్న కూడా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్కడ యూటర్న్ ఉండడంతో ప్రమాదాన్ని సూచిస్తూ కొందరు గుంతలో చెక్కలు, బ్యానర్లు తదితర వాటిని వేసినప్పటికీ ఆదమరిచి ఎవరైనా వాహనం నడిపితే ప్రమాదం బారిన పడక తప్పదని ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.



## తెలంగాణ రజక సంఘం రాష్ట్ర కన్వీనర్ కొన్నే సంపత్ గృహప్రవేశ వేడుకలకు హాజరైన మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి

నాచారం (వాయిస్ టుడే): తెలంగాణ రజక సంఘం రాష్ట్ర కన్వీనర్ కొన్నే సంపత్ నూతన గృహప్రవేశ మహోత్సవం బుధవారం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ప్రముఖుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి, బిజెపి నాయకులు బండ చంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కొన్నే సంపత్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన గృహంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కొన్నే సంపత్ దంపతుల గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని గృహ యజమానులను ఆశీర్వదించారు. అనంతరం కొన్నే సంపత్‌తో పాటు కుటుంబ సభ్యులను సన్మానించి, వారి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ రజక సంఘం బలోపేతానికి కృషి చేస్తున్న కొన్నే సంపత్ సేవలను ఈ సందర్భంగా పలువురు నాయకులు అభినందించారు. సమాజ అభ్యున్నతి కోసం ఐక్యంగా పనిచేస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొన్నే సత్యం, దినేష్, గట్టికొప్పుల లక్ష్మీనర్సయ్య, సీహెచ్ శ్రీనివాస్, నివాస్, మంజుల, వైశాలి, కొన్నే అర్చనతో పాటు బంధుమిత్రులు, రజక సంఘం నాయకులు, స్థానిక ప్రముఖులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొన్నే సంపత్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



## మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ జన్మదినం సందర్భంగా శ్రీ చిత్తారమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు

కుత్బుల్లాపూర్ జూన్ 17(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ జన్మదినం సందర్భంగా తన ఇష్టదైవం ప్రఖ్యాత గాంచిన శ్రీ చిత్తారమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలు పాల్గొన్నారు. అనంతరం ఆలయం నుండి తన నివాసానికి కార్యకర్తలు అభిమానులతో కలిసి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు...

వాయిస్
హైదరాబాద్
గురువారం 18 జూన్ 2026



## దమ్మాయిగూడలో బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ అభియాన్ - 2026 కార్యక్రమం

నాగారం, జూన్ 17:-(వాయిస్ టుడే): భారతీయ జనతా పార్టీ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ అధ్యక్షతన దమ్మాయిగూడ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ అధ్యక్షులు తోట నరేష్ పటేల్ ఆధ్వర్యంలో బుధవారం దమ్మాయిగూడ బాలాజీ నగర్ లోని పశు వైద్యశాల మరియు దాని పరిసర ప్రాంతాలలో స్వచ్ఛ భారత్ అభియాన్ 2026 కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరిగింది. ఈ పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగు సుదర్శన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కంటెస్టెడ్ ఎమ్మెల్యే సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, కార్యక్రమ కన్వీనర్, రాష్ట్ర కమిటీ సభ్యులు బుద్దవరం లక్ష్మీ వేణుగోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి సంపత్ యాదవ్, జిల్లా బాధ్యులు చలవాది ప్రవీణ్ రావు, జిల్లా బాధ్యులు, జోగారావు, జవహర్ నగర్ బిజెపి అధ్యక్షులు కమల్, జవహర్ నగర్ బిజెపి అధ్యక్షులు వేణుగోపాల్, నాగారం మాజీ అధ్యక్షులు మహేందర్ యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దమ్మాయిగూడ సీనియర్ నాయకులు మరియు ముఖ్య ప్రతినిధులు శ్రీ భరత్ రెడ్డి, రవీందర్ గౌడ్, సుజాత నాయక్, ధర్మేందర్, తడక కృష్ణ, కృష్ణ కిషోర్, ఆనంద్, బిక్షపతి గౌడ్, సురేష్ శర్మ, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, మల్లికార్జున రావు తదితరులతో పాటు బాలాజీ నగర్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## కుత్బుల్లాపూర్‌లో మంచినీటి సమస్యల పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలి : కోలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జూన్ 17(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నెలకొన్న మంచినీటి సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను ఎండీ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు సానుకూలంగా స్పందించినట్లు హన్మంత్ రెడ్డి తెలిపారు. అనంతరం బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, గత 15 సంవత్సరాలలో జరగని అభివృద్ధి ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరుగుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కుత్బుల్లాపూర్ ప్రజలు నీటి కొరతతో ఇబ్బందులు పడకుండా చూడటం తమ బాధ్యత అని పేర్కొన్న హన్మంత్ రెడ్డి, రాబోయే ఏడాది కాలంలో నియోజకవర్గంలో ఎలాంటి మంచినీటి సమస్య లేకుండా చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి కాలనీకి తగినంత తాగునీటి సరఫరా అందేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు.



## రైతుల భూములను ల్యాండ్ పుల్లింగ్‌లో స్థలంకేటాయించండి

### మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

నాగారం, జూన్ 17:-(వాయిస్ టుడే): నాగారం డివిజన్ రాంపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 388 లో ఎస్సీ, బీసీ రైతులు గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని ఆ రైతులకు ల్యాండ్ పుల్లింగ్ కింద స్థలాన్ని కేటాయించాలని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, రైతులు బుధవారం మేడ్చల్ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. రాంపల్లి గ్రామంలో సర్వే నంబర్ 388లో 38 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 270 మంది రైతులు వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. వరి, కూరగాయల పంటలను రైతులు సాగు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారని అదనపు కలెక్టర్ కు వివరించారు. ఆ పొలంలో తాతల తండ్రుల కాలం నుంచి వ్యవసాయం చే సుకుంటూ రైతులు బతుకుతున్నారని వివరించారు . రైతులకు న్యాయం చేసి ల్యాండ్ పుల్లింగ్ కింద స్థలాన్ని కేటాయించాలన్నారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయం చేసుకుంటున్న పొలాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ
# SIR ఉప్పల్ అసెంబ్లీ కార్యచరణ సమావేశం విజయవంతం





నాచారం (వాయిస్ టుడే):మల్లాపూర్‌లోని స్వాగత్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ఉప్పల్ నియోజకవర్గ కార్యచరణ సమావేశం ఉప్పల్ నియోజకవర్గ SIR ఇంచార్జ్ (BLA-1) పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది. ఈ సమావేశంలో దీజీపా రాష్ట్ర నాయకులు,ఉప్పల్ మాజీ శాసనసభ్యులు చీమా ప్రభాకర్, మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లారెడ్డి,బేతి సుభాష్ రెడ్డి,మాజీ మీజ కాటేపల్లి జనార్దన్ రెడ్డి,ఎు మోర్చ రాష్ట్ర అధ్యక్షులు రవి నాయక్,మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పరెడ్డి, SIR జిల్లా కో-కన్వీనర్ గొరిగే కృష్ణ,ఉప్పల్ నియోజకవర్గ SIR బృంద (ట్రోలి) సభ్యులు,దీూా-2లు,శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లు, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు,జిల్లా,రాష్ట్ర పదాధికారులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో SIR కార్యక్రమం యొక్క ప్రాధాన్యత, ఓటరు జాబితా ప్రక్షాళన, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడం, నకిలీ మరియు డూప్లికేట్ ఓట్ల తొలగింపు, కొత్త ఓటర్ల నమోదు, అలాగే రానున్న GHMC ఎన్నికల దృష్ట్యా బూత్ స్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణపై సమగ్రంగా మార్గనిర్దేశం చేసిన ఉప్పల్ మాజీ శాసనసభ్యులు చీమా ప్రభాకర్. ఈ కార్యక్రమానికి



హాజరై,పార్టీ నాయకత్వం అందించిన సూచనలు, మార్గదర్శకాలను తెలుసుకొని, శక్తి కేంద్ర స్థాయిలో SIR కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయడం ఆనందంగా ఉంది అని సమావేశం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరి ధన్యవాదాలు తెలిపిన ఉప్పల్ నియోజకవర్గం SIR ఇంచార్జ్ పోతగాని గోపాల్ గౌడ్.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి "పెన్షన్" పేదలకు టెన్షన్.. పేదలపై ఎందుకీ కక్ష?

### బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి డిమాండ్



కుత్బుల్లాపూర్ జూన్ 17(వాయిస్ టుడే ): జీడిమెట్ల 132 డివిజన్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇన్నాళ్లవుతున్నా, పేదలకు పెన్షన్లు ఇవ్వడంలో ఘోరంగా విఫలమైంది. దాదాపు 20 లక్షల కొత్త, పాత దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టి అవ్వాతాతలను, వికలాంగులను, ఒంటరి మహిళలను ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటూ నరకం చూపిస్తోంది ఈ కాంగ్రెస్ సర్కార్!

**కాంగ్రెస్ మోసాలు వాస్తవాలు**

మాట తప్పిన కాంగ్రెస్: ఎన్నికల మేనిఫెస్టోలో దివ్యాంగులకు రూ. 6 వేలు, వృద్ధులకు, వితంతువులకు రూ. 4 వేలు పెన్షన్ ఇస్తామని చెప్పి.. ఇప్పుడు ఎలాంటి పెంపు లేకుండా పాత పెన్షన్లే ఇస్తూ పేదలను నడిరోడ్డుపై నిలబెట్టింది. 20 లక్షల దరఖాస్తులు పెండింగ్: గత ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కూడా కలిపి దాదాపు 20 లక్షల మంది అర్హులు "చేయూత" పెన్షన్ల కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు.

కేవలం 2 లక్షల పెన్షన్లా?: బడ్జెట్‌లో కేవలం 2 లక్షల కొత్త పెన్షన్లనే మంజూరు చేయడం అంటే.. మిగతా 18 లక్షల మంది పేదల పొట్ట కొట్టడమే కదా?

**నాడు కేసీఆర్ హయాంలో..**

నాడు మన కేసీఆర్ నాయకత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ గౌరవంగా, ఎలాంటి ఇబ్బంది లేకుండా పెన్షన్లు ఇంటికే అందేవి. కానీ నేడు కాంగ్రెస్ పాలనలో పేదలకు దక్కింది కేవలం "టెన్షన్" మాత్రమే! జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని మరియు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్క అర్హుడికి తక్షణమే పెన్షన్లు మంజూరు చేయాలని, ఇచ్చిన హామీ ప్రకారం పెంచిన పెన్షన్ మొత్తాన్ని వెంటనే చెల్లించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. పేదల హక్కుల కోసం మన పోరాటం ఆగేది లేదు!.



## మియాపూర్‌లో శ్రీ సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల పూజా మహోత్సవంలో పాల్గొన్న బండి రమేష్

కూకట్‌పల్లి, జూన్ 16(వాయిస్ టుడే): మియాపూర్‌లో నిర్వహించిన శ్రీ సమ్మక్క--సారలమ్మ అమ్మవార్ల పూజా మహోత్సవ కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పాల్గొని అమ్మవార్ల దివ్య ఆశీర్వాదాలు పొందారు. రాచమల్ల కృష్ణ పటేల్ మరియు వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు ఆయన ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొని ప్రజలు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్, రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్, టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్ల సంజీవ రెడ్డి, రామచంద్ర, బాలింగ్ యాదగిరి గౌడ్, వీరేందర్ గౌడ్, కరుణాకర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, భాస్కర్ గౌడ్, తిరుపతి, తాంద్ర రాంచందర్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, రవికుమార్ గౌడ్, వాసు, దినేష్ గౌడ్, గిరి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. పూజా మహోత్సవం భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది.



## కింగ్‌డమ్ ఆఫ్ క్రైస్ట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో అనాథలు, మానసిక రోగులకు భారీ సహాయం

### – సొసైటీ అధ్యక్షుడు బిషప్ క్రీస్తురాజు

కూకట్‌పల్లి, జూన్ 16(వాయిస్ టుడే): కింగ్‌డమ్ ఆఫ్ క్రైస్ట్ మినిస్ట్రీస్ (కేసీఎమ్ ఎన్జిఓ సొసైటీ) ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట అలియాబాద్‌లోని అర్థాంతా డిసేబుల్డ్ ఆశ్రమంలో ఉన్న సుమారు 350 మంది అనాథలు, మానసిక రోగులకు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సరుకుల విలువ సుమారు రూ.60,000 వరకు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఆశ్రమ నిర్వాహకురాలు ఆరోగ్య మేరీ మాట్లాడుతూ, కేసీఎమ్ సొసైటీ తరచూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆశ్రమానికి అండగా నిలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సహాయం అందించిన కేసీఎమ్ ఎన్జిఓ సొసైటీ అధ్యక్షుడు బిషప్ క్రీస్తురాజు మరియు సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ అధ్యక్షుడు బిషప్ క్రీస్తురాజు మాట్లాడుతూ, కేసీఎమ్ ఎన్జిఓ సొసైటీ ఆధ్వర్యంలో నిరుపేదలు, అనాథలు, అవసరమైన వారికి ఆహారం మరియు ఇతర సహాయాలు అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు. ప్రతి నెల వందలాది మందికి సహాయం చేయడం దేవుడు కల్పించిన అవకాశంగా భావిస్తున్నామని, భవిష్యత్తులో మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజానికి తోడ్పాటునందిస్తామని తెలిపారు. అలాగే ఆశ్రమ నిర్వాహకులు చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కోశాధికారి శకుంతల, ఆంథోనీ ఫాదర్, ధనరాజ్ బ్రదర్, ప్రభాకర్ రెడ్డి, ఎనయా డేవిడ్, ప్రభాకర్, సువర్ణ, ఎస్తేర్ రాణి, స్వర్ణ, యేసుబాబు, అంజనీ, లిల్లీ, లక్ష్మి, పద్మ, సత్తిబాబు, నరేష్, దివ్య కుమార్, ప్రకాశ్, జీవన్, ప్రవీణ్, అరుణ్, ఉదయ్, అశోక్, గీత, మేరీ ప్రసన్న, స్నేహిత, నిత్య, రియన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఓటు అనేది చాలా అమూల్యమైనది

### మురారి స్మితా కోటేష్ గౌడ్

నాచారం (వాయిస్ టుడే)ఓటు అనేది చాలా అమూల్యమైనదాని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ అన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు మంగళవారం తార్నాక డివిజన్ మెహతాబ్ ఆర్కేడ్, మెయిన్ రోడ్ పలు ప్రాంతాల్లో పర్యటించి గడప గడపకు తిరుగుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం చేప ట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియో గించుకోవాలని పేర్కొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### డిఎంహెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్




హైదరాబాద్, జూన్ 17: ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు, వైద్య సిబ్బంది కృషి చేయాలని హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ట శ్రీనివాస్ అన్నారు. బుధవారం అంబర్ పేట క్లస్టర్ పరిధిలోని బాగ్ అంబర్ పేట, ముషీరాబాద్, బోలక్ పూర్, అంధ్రమహిళ సభ, హరాజ్ పెంట, తిలక్ నగర్ యుపిహెచ్ సీ లకు చెందిన వైద్యాధికారులు, సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో నల్లకుంట ఫీవర్ ఆసుపత్రి ప్రాంగణంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ ఓ మాట్లాడుతూ... ప్రజలకు నాణ్యమైన, అందుబాటులో ఉండే ఆరోగ్య సేవలను సమర్థవంతంగా అందించడం ప్రతి ఆరోగ్య సిబ్బంది బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రజారోగ్య కార్యాక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, గర్భిణీల సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలు, అంటువ్యాధుల నివారణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగీ, చికున్ గునియా పై ఇంటింటి ఆరోగ్య సర్వేలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే ఆరోగ్య సేవల పట్ల ప్రజల్లో మరింత అవగాహన కల్పించి, ప్రతి అర్హులైన లబ్దిదారునికి ప్రభుత్వ ఆరోగ్య పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని ఆదేశించారు. సమావేశంలో డాక్టర్ శ్రీధర్, డాక్టర్ అనిత, డాక్టర్ శ్రీకళ, డాక్టర్ ఆశ్రిత రెడ్డి, డాక్టర్ మనోజ్ రెడ్డి, డాక్టర్ వంశిప్రియా, తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్, పువ్వాడ, వద్దిరాజు సమక్షంలో పాలేరు కార్యకర్తల సమావేశం

ఖమ్మం, జూన్ 17 (వాయిస్ టుడే): బీఆర్ఎస్ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం బుధవారం ఖమ్మం వెంకటగిరి క్రాస్ రోడ్స్‌లోని హర్ష కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర హాజరయ్యారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు (కేటీఆర్), మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హెలికాప్టర్‌లో ఖమ్మం చేరుకుని సమావేశంలో పాల్గొన్నారు. ప్రత్యేక ఓటర్ల సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం నేపథ్యంలో బూత్ లెవల్ ఏజెంట్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుసరించాల్సిన విధానాలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై కేటీఆర్ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలని, పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు,



మాజీ మంత్రి రెడ్యానాయక్, మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్ రెడ్డి, మెచ్చా నాగేశ్వరరావు, జెడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్, పార్టీ నాయకులు దిండిగల రాజేందర్, బొమ్మెర రాంమూర్తి, ఏనుగుల రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరైన గులాబీ శ్రేణులు "జై తెలంగాణ -- జై జై తెలంగాణ", "వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి", "జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్", "రేవంత్ రెడ్డి పోవాలి -- కేసీఆర్ రావాలి" అంటూ నినాదాలు చేస్తూ సభా ప్రాంగణాన్ని మార్మోగించారు.




## గుర్తూరు పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

తొర్రూరు, జూన్ 17 వాయిస్ టుడే : తొర్రూరు మండలం గుర్తూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కవిత బాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి ఆశీర్వదించారు. అలాగే మండల విద్యాశాఖ అధికారి బుచ్చయ్య పాల్గొని విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి తిరుమలేష్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు ఆశీర్వచనాలు అందించి వారి విద్యాభ్యాసం విజయవంతం కావాలని కోరారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, విద్యాశాఖ అధికారుల సమక్షంలో ఎంతో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్స్ ఎం అశోక్, ఎం రవీందర్, ఎంవీఎస్ ప్రసాద్, ఏ గౌతమ్, సిఆర్పిఎఫ్ రమేష్ పాల్గొన్నారు.



## తెలుగు సాహిత్య మహాసభల్లో శ్రీనివాస్‌కి సన్మానం

తొర్రూరు, జూన్ 17 వాయిస్ టుడే : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రి ( రాజమహేంద్రవరం) లో గల గ్లోబల్ యూనివర్సిటీ, లో చైతన్య సరస్వతి శ్రీ శ్రీ కళా వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల ఏడవ ప్రపంచ తెలుగు మహాసభలు తెలుగు భాషా సంస్కృతి వైభవం, సాహిత్యం కలలు తెలుగు సాంప్రదాయాలతో కూడిన కార్య క్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం ఖానాపురం గ్రామానికి చెందిన కవి మహానగరం రిపోర్టర్ నాల్లం శ్రీనివాస్ పాల్గొన్నందుకు గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ చైర్మన్ కేవీపీ సత్యనారాయణ ( చైతన్య ) రాజు, శ్రీ శ్రీ కళావేదిక ఫౌండర్ డాక్టర్ కత్తి మండ ప్రతాప్, ఉత్తమ సాహితీవేత్తగా మెమొంటోను అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ముసుగు శ్రీనివాస్, ఈనాడు సాహిత్యం పేజీ నిర్వాహకులు ఎర్ర ప్రగడ తెలుగు యూనివర్సిటీ హైదరాబాద్, గౌరీ శంకర్, కూడా చైర్మన్ గండి కృష్ణ, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ టీ పార్థసారథి తో పాటు సుమారు వెయ్యిమంది కవులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ

### జూన్ 20న కల్వకుంట్ల కవిత పర్యటనను విజయవంతం చేయాలి : రాష్ట్ర అబ్జర్వర్ గజ్జి డేవిడ్



వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 17 : తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ నగరంలోని పలు డివిజన్లలో జెండా పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు రాష్ట్ర అబ్జర్వర్, వరంగల్ ఈస్ట్ ఽ వెస్ట్ నియోజకవర్గాల అబ్జర్వర్ గజ్జి డేవిడ్ సూచనలతో జిల్లా ఈస్ట్ ఽ వెస్ట్ ఇన్‌చార్జ్ వెలిగేటి రవికుమార్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్ సర్కార్ బావి, 20వ డివిజన్ కాశిబుగ్గ గాంధీ విగ్రహం, 18వ డివిజన్ నర్సంపేట్ లేబర్ కాలనీ, 11వ డివిజన్ హంటర్ రోడ్ ఓల్డ్ బీట్ బజార్ జంక్షన్, 42వ డివిజన్ ఆర్టీవో ఆఫీస్ జంక్షన్, 56వ డివిజన్ గోపాల్పూర్ ప్రాంతాల్లో తెలంగాణ రక్షణ సేన జెండాలను ఆవిష్కరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఈ నెల 20వ తేదీన వరంగల్ పోరుగడ్డపై కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా జరగనున్న తెలంగాణ రక్షణ సేన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించి గజ్జి డేవిడ్, వెలిగేటి రవికుమార్‌లు స్థల పరిశీలన నిర్వహించారు. తదుపరి ఎనుమాములలోని వెలిగేటి రవికుమార్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అబ్జర్వర్ గజ్జి డేవిడ్ మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటిచెప్పే విధంగా జూన్ 20న నిర్వహించనున్న కల్వకుంట్ల కవిత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఈస్ట్ ఽ వెస్ట్ అబ్జర్వర్ గజ్జి డేవిడ్, వరంగల్ ఈస్ట్ ఽ వెస్ట్ ఇన్‌చార్జ్ వెలిగేటి రవికుమార్, వరంగల్ సీనియర్ నాయకురాలు నూరున్నిస, మానుపాటి రమేష్, హనుమకొండ సీనియర్ నాయకురాలు మంజుల, తడిగొప్పుల మల్లేష్, సోల్తి కిషోర్, లత, భరత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో నిందితుల అరెస్ట్



అశ్వారావుపేట గ్రామీణం: ట్రాక్టర్, ట్రక్కులు చోరీ కేసులోని ముగ్గురు నిందితులను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. అశ్వారావుపేట సీఐ నాగరాజు రెడ్డి కథనం ప్రకారం.. ఏపీలోని ఏలూరు జిల్లా అంకంపాలెంకు చెందిన కట్టూరి సుందరబాబు, అశ్వారావుపేట మండలం నారాయణపురానికి చెందిన జక్కుల నాగేశ్వరరావు, అదే గ్రామానికి చెందిన నరదాల ప్రసాద్ ముఠాగా ఏర్పడ్డారు. ఈ నెల 13న నారాయణపురం శివారులో పార్కింగ్ చేసి ఉన్న ఆవుల ప్రసాద్‌కు చెందిన ట్రాక్టర్ చోరీకి గురైంది. దీంతో పాటు తిమ్మా శ్రీకాంత్‌కు చెందిన దుక్కిచేసే యంత్రం కూడా ఎత్తుకెళ్లారు. బుధవారం ఓ ట్రాక్టర్‌లో ట్రక్కును ఎక్కించుకొని సత్తుపల్లిలో విక్రయించేందుకు తీసుకెళ్తున్న క్రమంలో పాపిడిగూడెం రోడ్డులో వాహనాల తనిఖీలు చేస్తున్న పోలీసులకు చిక్కారు. విచారణలో నిందితులు చోరీకి పాల్పడినట్లు అంగీకరించడంతో కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు. నిందితులను దమ్మపేట న్యాయస్థానంలో ప్రవేశ పెట్టగా న్యాయమూర్తి వారికి రిమాండ్ విధించినట్లు సీఐ పేర్కొన్నారు.

## అంగరంగ వైభవంగా భద్రకాళి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ

### ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నాయిని,కుటుంబసభ్యులు

హనుమకొండ, (వాయిస్ టుడే) : హనుమకొండలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రఖాళీ అమ్మవారి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు,కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు భద్రఖాళీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య వారికి పూర్ణకుంభ స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందజేశారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. ప్రత్యేకంగా అలంకరించిన ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకోగా భక్తులు భారీ సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ డైరక్టర్,ఆలయ ఈవో సునీత,ఆలయ అధికారులు,ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు,భక్తులు పాల్గొన్నారు.



## విద్య హక్కా? వ్యాపారమా?

### -- కార్పొరేట్ విద్యా దోపిడీపై చీఖీ ఆందోళన

### ఫీజు దోపిడీకి పాల్పడుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి: నీరటి రామ్ ప్రసాద్ పటేల్



మంచిర్యాల, జూన్ 18 (వాయిస్ టుడే): విద్య హక్కా? వ్యాపారమా? అనే అంశంపై ప్రభుత్వాలు పునరాలోచించాలని నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ (NSF) రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ డిమాండ్ చేశారు. బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ హర్ష డిగ్రీ కాలేజీలో చీఖీ ఆధ్వర్యంలో "కార్పొరేట్ హఠావో -- ప్రభుత్వ పాఠశాల బచావో" పేరుతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కొందరు కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులను అధిక ఫీజులతో దోచుకుంటూ కోట్ల రూపాయలు సంపాదిస్తున్నాయని ఆరోపించారు. రాజకీయ పార్టీలకు నిధులు అందించి, అధికార అండతో విద్యను వ్యాపారంగా మార్చేశారని విమర్శించారు.

ఒకే అనుమతితో ఐఐటీ, నీట్, ఏసీ క్యాంపస్‌లు అంటూ వివిధ పేర్లతో విద్యాసంస్థలు నిర్వహిస్తూ లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. అడ్మిషన్ ఫీజులతో పాటు పుస్తకాలు, యూనిఫాంలు, ఇతర సామగ్రి పేర్లతో విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి పనిచేయాలని, లేకపోతే విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యను సేవా రంగంగా కాకుండా వ్యాపారంగా మార్చే ధోరణిని అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రంగు రాజేశం, ఖాఖీ× జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి, దీ=ాం నాయకుడు నక్క తిరుపతి, జనసేన నాయకుడు ప్రకాష్, నీరటి రాకేష్, జాబు ఆశిష్, మణిచరణ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలికి భరోసా.. రూ. 2.50 లక్షల ఎల్ఓసి మంజూరు

### - తక్షణమే స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేట ,జూన్ 17(వాయిస్ టుడే): ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. వేములవాడ నియోజకవర్గం, కోనరావుపేట మండలం మర్తన్నపేట గ్రామానికి చెందిన జవ్వాజి సత్తవ్వ అనారోగ్యంతో బాధపడుతూ, అత్యవసర వైద్యం అవసరమైన పరిస్థితుల్లో ఉండగా ఎమ్మెల్యే వెంటనే స్పందించారు. బాధితురాలి పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు, హైదరాబాద్‌లోని నిమ్స్ (చీ×మీు) ఆసుపత్రి వైద్యులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడారు. సత్తవ్వకు మెరుగైన వైద్యం అందేలా చూసుకోవాలని సూచించారు. అంతేకాకుండా, వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వం నుండి రూ. 2,50,000 విలువ గల ఎల్ఓసి (=ూజ) ని తక్షణమే మంజూరు చేయించారు. ప్రభుత్వ విప్ తమను ఆదుకోవడం పట్ల బాధితురాలి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. కష్టకాలంలో తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారికి వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అటవీ విధ్వంసం.. టేకు వనం నరికివేత!



చందుర్తి, జూన్ 17,వాయిస్ టుడే: చందుర్తి మండలం మల్యాల సెక్షన్ పరిధిలోని లింగంపేట అటవీ ప్రాంతంలో భారీగా టేకు వనం నరికివేతకు గురైంది. సుమారు ఎకరం మేర టేకు వనాన్ని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు నరికివేసిన ఘటన బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం ఈ అటవీ విధ్వంసంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యం కారణంగానే ఈ దుశ్చర్య జరిగిందని వారు ఆరోపిస్తున్నారు.ఘటనా స్థలంలో తాజాగా నరికివేసిన టేకు చెట్ల మొదళ్లు, దుంగలు మరియు కొమ్మలు అక్కడక్కడా పడి ఉండటాన్ని గమనించవచ్చు. అయితే, అక్రమార్కులు ఇప్పటికే కొంత విలువైన కలపను తరలించి ఉంటారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## మెగా లోక్ అదాలత్ త్వరగా పరిష్కరించుకోండి

### ఎస్ఐ కె. ప్రశాంత్ రెడ్డి



కోనరావుపేట,జూన్ 17 (వాయిస్ టుడే): కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన కేసుల పరిష్కారం కోసం, జూన్ 20న మెగా లోక్ అదాలత్ నిర్వహించబడుతోంది. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోనరావుపేట ఎస్ఐ కె. ప్రశాంత్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. సివిల్ మరియు క్రిమినల్ కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం లోక్ అదాలత్ ద్వారా లభిస్తుందని వివరించారు. ప్రధానంగా కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలు, చెక్ బౌన్స్ కేసులు మరియు బ్యాంక్ రికవరీ వంటి కేసులను ఈ వేదిక ద్వారా పరిష్కరించుకోవచ్చని ఆయన తెలిపారు. చట్టపరమైన చిక్కులు లేకుండా, సులభంగా కేసులు పరిష్కరించుకోవాలనుకునే వారు ఈ మెగా లోక్ అదాలత్‌ను సంప్రదించాలని కోరుతున్నారు.

వాయిస్
హైదరాబాద్
గురువారం 18 జూన్ 2026



## ఎస్ఐఆర్ ప్రక్రియలో బీఎల్ఏల పాత్ర కీలకం

**రాబోయే రోజుల్లో డివిజన్ స్థాయిలో క్రియాశీలకంగా పని చేయాలి**

**30, 5, 6 డివిజన్ల బీఎల్ఏ ల సమావేశంలో దాస్యం వినయ్ భాస్కర్**

హనుమకొండ, (వాయిస్ టుడే) : కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ ప్రక్రియలో బీఎల్ఏ ల పాత్ర కీలకం అని.. ఖచ్చితంగా బీఎల్ఏ లు పాల్గొనాలని మాజీ ప్రభుత్వ ఛీఫ్ విప్,హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ సూచించారు. నియోజకవర్గంలోని 30, 5, 6 డివిజన్లవ బీఎల్ఏ ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఓటరుకు ఓటు మ్యాపింగ్ కు బీఎల్ఓ లతో కలిసి పని చేయాలని అన్నారు. ఓటర్లను గుర్తించి వారి ఓటును మ్యాపింగ్ చేసేలా కృషి చేయాలని తెలిపారు. అర్హుల ఓటును తొలగించకుండా కాపాడాలని అన్నారు. పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేద్దామని అన్నారు. దానిలో భాగంగా ఇప్పటికే బూత్ కమిటీలను,డివిజన్ ఇంచార్జ్ లను పార్టీ పరంగా నియమించడం జరిగిందని తెలిపారు. ఎన్నికలు ఉన్నా లేకున్నా బూత్ కమిటీలే ప్రామాణికంగా త్వరలో మరింతగా క్షేత్ర స్థాయిలో పని చేద్దామని పిలుపునిచ్చారు పార్టీ కోసం పని చేసే వారికి అవకాశాలు,గుర్తింపు ఉంటుందని భరోసానిచ్చారు. అవకాశావాదులు పార్టీని విడిచిపోయారు,అంకితభావం ఉన్న ఆత్మీయులు పార్టీ కి అండగా ఉన్నారని అన్నారు. పశ్చిమ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ శ్రేణులు, గులాబీ సైనికులు పోరాడుతున్నారు. ఉద్యమిస్తున్న, ప్రజల అండగా ఉన్న మనపై కేసులు నమోదు అవుతున్నాయి అయినా పోరాటం ఆపబోమని,అండగా ఉన్న పార్టీ శ్రేణులకు అందరికి ప్రత్యేక ధన్యవాదాలు అని..ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై కలిసి పోరాడుదామని పిలుపునిచ్చారు.



## పరకాల మహిళల ఉపాధి కోసం నిరంతర కృషి

**కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో స్థానిక మహిళలకే తొలి ప్రాధాన్యత**

**మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి,ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి**

హనుమకొండ జిల్లా, (వాయిస్ టుడే) : పరకాల పట్టణంలో పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి,ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న మహిళలతో ముచ్చటించి వారికి అందుతున్న శిక్షణ,సౌకర్యాలు,ఉపాధి అవకాశాలపై అడిగి తెలుసుకున్నారు. శిక్షణా కేంద్రంలో అమలవుతున్న కార్యక్రమాలను పరిశీలించిన వారు మహిళలకు మరింత నాణ్యమైన శిక్షణ అందించే దిశగా నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళల సాధికారతకు ఉపాధి,ఆర్థిక స్వావలంబన ఎంతో ముఖ్యమని అన్నారు. గ్రామీణ,పట్టణ ప్రాంత మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పోచంపల్లి ఫౌండేషన్ కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా మహిళలు కుటుంబానికి అండగా నిలవడంతో పాటు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగగలుగుతారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. ఆ పరిశ్రమలో పరకాల నియోజకవర్గ మహిళలకు తొలి ప్రాధాన్యత దక్కేలా కృషి చేస్తున్నామని,అందుకోసమే ముందస్తుగా మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రతి గ్రామంలోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి రంగంలో రాణించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, మహిళలు, పోచంపల్లి ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాములోరికి ఘనంగా తిరుమంజనం



భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో బుధవారం రామయ్యను ప్రత్యేకంగా పూజిం చారు. వారానికి ఒకసారి ఉండే తిరుమంజనం ఘనంగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. సుప్రభాతం పలికి ఆరాధించి నామార్చన పఠించారు. రామయ్య తండ్రి దివి నుంచి భువికి దిగివచ్చిన తీరును వైదిక పెద్దలు చెప్పి అలరించారు. క్షేత్ర మహాత్మ్యంపై సాగిన ప్రవచనం ఆకట్టుకుంది. వైష్ణవ సంప్రదాయం మేరకు విష్వక్సేనుణ్ని పూజించి పుణ్యాహవాచనం చేశారు. వధూవరుల గోత్ర నామాలను చదివి ప్రవరను పఠించారు. సీతమ్మకు యోక్త్రాన్ని, రామయ్యకు యజ్ఞోపవీతాన్ని అలంకరించారు. నిత్య కల్యాణంలో భాగంగా మాంగళ్యధారణ, తలంబ్రాల వేడుక పరమానందం కలిగించింది. దర్బారు సేవ వైభవాన్ని సంతరింపజేసింది.

## నయనానందభరితంగా తిరువీధి సేవ

భద్రాచలం, న్యూస్‌టుడే: పునర్వసు సందర్భంగా భద్రాచలం రామాలయంలో బుధవారం రాత్రి తిరువీధి సేవను ఘనంగా నిర్వహించారు. జయజయ నీరాజనాల మధ్య పల్లకీలో ఉన్న దేవదేవుడికి పట్టణ వీధుల్లో ఊరేగింపు నయనానందకరంగా సాగింది. రామాలయం నుంచి రాజవీధి గుండా తాతగుడి వరకు భజనలు, కీర్తనల మధ్య అడుగడుగునా అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడికి హారతులు అందించారు. సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈఓ దామోదర్‌రావు, ఏఈఓ శ్రావణ్‌కుమార్, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# అభిమాని కలను నిజం చేసిన జనసేనాని

**మానవత్వం చాటుకున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

**జన్యుపరమైన వ్యాధితో భాధపడుతున్న అభిమానికి పరామర్శ**

**బాలుడి మాటలు విని భావోద్వేగానికి లోనైన పవన్**

**చికిత్స కోసం రూ. లక్ష ఆర్థిక సహాయం**

**ఇల్లు కట్టిస్తా..తల్లిదండ్రులకు క్యాంటీన్ పెట్టిస్తానని హామీ**

**బాలుడి తల్లిదండ్రులతో కలిసి భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు**

**ఫలించిన సామాజికవేత్త చిలువేరు శంకర్ నెల రోజుల ప్రయత్నం**

**పవన్ కళ్యాణ్‌తో సెల్ఫీలు దిగిన పోలీసులు**

**పవన్‌ను చూసేందుకు కిక్కిరిసిన వరంగల్ రహదారులు**



ఉమ్మడి వరంగల్ జిల్లా, (వాయిస్ టుడే) : అరుదైన వ్యాధితో మంచానికే పరిమితమైన ఓ అభిమాని కోరికను తీర్చడమే కాకుండా అతడి కుటుంబానికి అండగా నిలుస్తూ జనసేన పార్టీ అధ్యక్షుడు,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, హీరో పవన్ కళ్యాణ్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. హనుమకొండకు చెందిన 17 ఏళ్ల నిరంజన్ చిన్నప్పటి నుంచే డుచెన్ మస్కులర్ డిస్ట్రోఫీ (డీఎండీ) అనే అరుదైన జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్నాడు. ప్రస్తుతం పూర్తిగా మంచానికే పరిమితమైన అతడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను ఒక్కసారైనా కలవాలని ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నాడు. తన అభిమాన నాయకుడిని చూడాలన్న కోరికను మనసులోనే దాచుకున్నాడు.

**నేరుగా ఇంటికి వెళ్లి పరామర్శించిన పవన్..**

నిరంజన్ కోరిక గురించి ఒక సామాజికవేత్త సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ ద్వారా తెలుసుకున్న పవన్ కళ్యాణ్ బుధవారం ప్రత్యేకంగా హనుమకొండకు చేరుకుని నేరుగా అతడి నివాసానికి వెళ్లారు. మంచంపై ఉన్న నిరంజన్‌ను హాయ్ అని ఆప్యాయంగా పలకరించిన పవన్ అతనిని హత్తుకుని,నుదుటిపై ముద్దుపెట్టి ధైర్యం చెప్పారు. "చిన్నప్పటి నుంచి మీరంటే ప్రాణం" అని నిరంజన్ చెప్పడంతో పవన్ కళ్యాణ్ భావోద్వేగానికి లోనయ్యారు. నిరంజన్ ఆరోగ్యంగా ఉన్న రోజుల్లో తాను చేసిన డ్యాన్స్ వీడియోలను కూడా ఆసక్తిగా వీక్షించారు.

**కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం..**

నిరంజన్ తల్లిదండ్రులు పొనుగోటి రంగోపాల్,మానసతో మాట్లాడిన పవన్ కళ్యాణ్ బాలుడి ఆరోగ్య పరిస్థితి,చికిత్స వివరాలను తెలుసుకున్నారు. "భగవంతుడి ఆశీస్సులు బాబుకు ఎల్లప్పుడూ ఉంటాయి" అంటూ తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి తెప్పించిన పవిత్ర వస్త్రాన్ని నిరంజన్‌కు కప్పి,నుదుటిపై కుంకుమ పెట్టి,అక్షింతలు చల్లి,తీర్థప్రసాదాలూ అందజేశారు. కుటుంబ సభ్యుల్లో మనోధైర్యం నింపారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ. లక్ష ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం నిరంజన్ తల్లిదండ్రులతో కలిసి వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, బాలుడి ఆరోగ్యం కోసం ప్రార్థించారు.

**"చల్లగా ఉండాలి" అంటూ స్వహస్తాలతో సందేశం..**

ఈ సందర్భంగా బాలుడు అందించిన డైరీలో "ప్రియమైన నిరంజన్.. చల్లగా ఉండాలి" అంటూ స్వహస్తాలతో సందేశం రాసి అందజేశారు. తనకు కుక్కపిల్లను పెంచుకోవాలని ఉందని నిరంజన్ చెప్పగా, "నేనే కొనిపంపిస్తాను" అంటూ హామీ ఇచ్చారు. పవన్ రాసిన పదాలను చూసిన కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు.

**ఇల్లు నిర్మిస్తా.. క్యాంటీన్ ఏర్పాటు చేస్తానని భరోసా**

కుటుంబ జీవనోపాధిపై కూడా ప్రత్యేకంగా ఆరా తీసిన పవన్ కళ్యాణ్ నిరంజన్ తల్లి గతంలో కాకతీయ ఆసుపత్రి క్యాంటీన్‌లో పనిచేసేదని తెలుసుకుని కుటుంబానికి ఉపాధి కల్పించేలా క్యాంటీన్ ఏర్పాటు చేయిస్తానని భరోసా ఇచ్చారు. అలాగే నిరంజన్ కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

**నెల రోజులుగా శ్రమించిన సామాజికవేత్త చిలువేరు శంకర్**

సామాజికవేత్త చిలువేరు శంకర్ నెల రోజులుగా చేసిన ప్రయత్నం చివరకు ఫలించింది. జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న నిరంజన్ పవన్ కళ్యాణ్‌కు వీరాభిమాని అని తెలుసుకున్న శంకర్, సోషల్ మీడియాలో నిరంజన్‌కు సంబంధించిన వీడియోలను విస్తృతంగా షేర్ చేశారు. అంతటితో ఆగకుండా సినీ పరిశ్రమలో తనకున్న పరిచయాల ద్వారా నిరంజన్ పరిస్థితిని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. చివరకు బుధవారం పవన్ కళ్యాణ్ స్వయంగా హనుమకొండకు వచ్చి నిరంజన్‌ను పరామర్శించడంతో అతడి కల నెరవేరింది. ఈ సందర్భంగా నిరంజన్ తల్లిదండ్రులు చిలువేరు శంకర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

**పవన్‌ను చూసేందుకు పోటెత్తిన జనం.. సెల్ఫీ లు దిగిన పోలీసులు..**





పవన్ కళ్యాణ్ హనుమకొండ పర్యటన సందర్భంగా ఆయనను చూసేందుకు జనం,జనసేన కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వరంగల్,హనుమకొండ ప్రధాన రహదారులు అభిమానులతో కిక్కిరిసిపోయాయి. పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా అభిమాని నిరంజన్ ఇంటి వద్ద డ్యూటీలో ఉన్న పోలీసులు పవన్ తో సెల్ఫీ లు దిగారు. ఏమాత్రం మొహమాటం వ్యక్తంచేయని పవన్ సెల్ఫీలు దిగడానికి వచ్చిన పోలీసుల ఫోన్ లను తీసుకొని తానే స్వయంగా సెల్ఫీలకు ఫోజులిచ్చారు. ఈ ఘటనతో షాక్ తిన్న పోలీసులు సంబరమాశ్చర్యంలో మునిగిపోయారు. పక్క రాష్ట్రంలో డిప్యూటీ సీఎం గా ఉంటూ,సినిమాల్లో బిజీగా ఉండే పవన్ కళ్యాణ్ అనారోగ్యంతో మంచానపడిన తన అభిమాని కోసం స్వయంగా హనుమకొండకు వచ్చి సుమారు గంట సమయం పాటు అభిమాని ఇంట్లో గడపడంతో పవన్ కళ్యాణ్ కు ఉన్న మానవత్వాన్ని గ్రహించిన వరంగల్ వాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఒక అభిమాని కలను నిజం చేయడమే కాకుండా అతడి కుటుంబానికి భరోసా కల్పిస్తూ పవన్ కళ్యాణ్ చూపిన మానవత్వం అందరినీ కదిలించింది.

**నిరంజన్ ధైర్యం నన్ను కదిలించింది.. సీఎంకు కృతజ్ఞతలు: పవన్**

అనంతరం సోషల్ మీడియా వేదికగా స్పందించిన పవన్ కళ్యాణ్ నిరంజన్ ధైర్యం,ఆత్మవిశ్వాసం తనను ఎంతో కదిలించాయని పేర్కొన్నారు. "ప్రియమైన నిరంజన్.. నీ ధైర్యం నీ వయసుకంటే గొప్పది. త్వరలో నిన్ను సంపూర్ణ ఆరోగ్యంతో, చిరునవ్వుతో చూడాలని కోరుకుంటున్నా" అని ట్వీట్ చేశారు. తన పర్యటనకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వం,పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

## కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**గ్రామాలు,పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత**

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజులి**



కాజీపేట, (వాయిస్ టుడే) : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ కడిపికొండ గ్రామంలో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు మరియు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలు,పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తోందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా కమ్యూనిటీ హాల్స్,రహదారులు,డ్రైనేజీలు తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయితే సామాజిక,సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు స్థానిక ప్రజలకు ఒక శాశ్వత వేదిక అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. అలాగే సీసీ రోడ్డు నిర్మాణంతో గ్రామంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడి ప్రజలకు ఇబ్బందులు తొలగనున్నాయని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కడిపికొండ గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, ప్రతి డివిజన్‌ను సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు,ముదిరాజ్ సంఘ ప్రతినిధులు,కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..




## గంజాయిని నిర్మూలిద్దాం

శ్రీకాళహస్తి,జూన్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): శ్రీకాళహస్తిలో గంజాయి రహిత సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ పోలీసు ఉన్నతాధికారులు తీసుకున్న నిర్ణయం మాదకద్రవ్యాల వల్ల యువత భవిష్యత్తు నాశనం కాకుండా చూడటంలో పోలీసు యంత్రాంగం కఠినంగా వ్యవహరించడం గంజాయి లేదా మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడటం అనేది మనందరి సామాజిక బాధ్యత. మన యువతను ఆరోగ్యకరమైన మార్గంలో ఉండాలి అని డిఎస్పి చెప్పినారు పోలీసుల కీలక చర్యలు నిఘా పెంపు పట్టణంలోని అనుమానిత ప్రాంతాలు, విద్యాసంస్థల పరిసరాలు, మరియు శివారు ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా అక్రమ రవాణా నియంత్రణ అంతర్రాష్ట్ర సరిహద్దుల నుండి గంజాయి రవాణాను అడ్డుకోవడానికి తనిఖీ కేంద్రాలను పటిష్టం చేశారు.

కౌన్సెలింగ్ ఠ అవగాహన: గంజాయికి బానిసలైన వారిని గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇప్పించడం మరియు యువతకు దీని దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం .కఠిన చర్యలు: గంజాయి విక్రయదారులుకు సరఫరాదారులు ఎవరైనా సరే, ఎంతటి వారైనా కఠినంగా శిక్షించేలా కేసులు నమోదు చేయడం.ఈ సామాజిక రుగ్మతను నిర్మూలించడంలో ప్రజల భాగస్వామ్యం చాలా కీలకం సమాచారం అందించండి: మీ ప్రాంతంలో ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నట్లు లేదా వాడుతున్నట్లు తెలిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించండి. మీ వివరాలను గోప్యంగా ఉంచుతామని డిఎస్పి చెప్పినారుఈ కార్యక్రమంలో డిఎస్పి నర్సింగ్ మూర్తి సీఐ తిమ్మప్ప వన్ టౌన్ పోలీసులు టూ టౌన్ పోలీసులు అర్బన్ పోలీసులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ జన్మదిన వేడుకలు



కోదాడ, జూన్ 17 : (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రజాసేవను పరమావధిగా భావిస్తూ ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్న కోదాడ ఎమ్మెల్యే శ్రీమతి నలమాద పద్మావతి ఉత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలను మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి రాజకీయ, సామాజిక సేవలను కొనియాడిన ఎర్నేని మాట్లాడుతూ మహిళా నాయకత్వానికి ఆమె నిలువెత్తు నిదర్శనమని, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆమె చూపుతున్న చొరవ, అభివృద్ధి పట్ల ఉన్న నిబద్ధత, ప్రజల పట్ల ఉన్న అంకితభావం ఆమెను ప్రత్యేక నాయకురాలిగా నిలబెట్టాయని పేర్కొన్నారు. కోదాడ నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సుమారు రూ.1938 కోట్ల నిధులను తీసుకువచ్చి రహదారులు, తాగునీటి సదుపాయాలు, సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, పట్టణ మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాల అమలులో వేగం పెంచి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ప్రగతి ప్రదాతగా పద్మావతి ఉత్తమ్ రెడ్డి నిలిచారని తెలిపారు. ప్రజల అవసరాలను నేరుగా తెలుసుకునేందుకు నిరంతరం ప్రజల్లో ఉంటూ, ప్రతి వర్గానికి అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఆమె ప్రజా ప్రతినిధిగా విశేష గుర్తింపు పొందారని అన్నారు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత, పారదర్శకతకు ప్రతీకగా నిలుస్తూ ప్రజా విశ్వాసాన్ని చూరగొన్న నాయకురాలిగా పద్మావతి ఉత్తమ్ రెడ్డి ఎదిగారని కొనియాడారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాలు, పట్టణ ప్రాంతాల్లో సమాన అభివృద్ధి లక్ష్యంతో ముందుకు సాగుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, సామాన్య ప్రజలకు అండగా నిలుస్తూ, నిస్వార్థ సేవతో రాజకీయాలకు ఆదర్శంగా నిలిచిన ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కోదాడ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఆమె చేపడుతున్న కృషి మరింత విజయవంతం కావాలని, భగవంతుడు ఆమెకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు, సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, కౌన్సిలర్ లు కట్టబోయిన జ్యోతి శ్రీనివాస్, పాశం శ్రీనివాస్, నాగేంద్రమ్మ, కాంగ్రెస్ నాయకులు ఉప్పగండ్ల శ్రీనివాస రావు, రావెళ్ల కృష్ణారావు మైలారి శెట్టి భాస్కర్ మట్టపల్లి సాలయ్య, కాజా, నెమ్మది దేవమని ప్రకాష్ బాబు, వంటిపులి శ్రీనివాస్, వేమూరి విద్యాసాగర్, గంధం పాండు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య

### మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్

హుజూర్ నగర్, జూన్, 17 (వాయిస్ టుడే ప్రతినిధి): మఠంపల్లి మండలం అంజలి పురం గ్రామంలో 15 సంవత్సరాల సుదీర్ఘ విరామానంతరం జీరో ఎన్రోల్మెంట్ ప్రాథమిక పాఠశాలను బుధవారం స్థానిక గ్రామ సర్పంచ్ గోలి శ్రీనివాస్, మండల విద్యాధికారి భూక్యా సైదా నాయక్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పెనుగొండ శ్రీనివాస్ సంయుక్తంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని అందువలన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలను చేర్పించి వారి విద్యాభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు. ఈ పాఠశాలను తెరుచుటకు కృషిచేసిన గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గానికి మరియు గ్రామ ప్రజలకు అభినందనలు తెలియజేశారు. గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం ప్రజల బాధ్యత అని గ్రామ సర్పంచ్ గోలి శ్రీనివాస్ తెలియజేశారు. ఈ పాఠశాలకు గ్రామ ప్రజలు వాలంటీర్ ను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ వారి వారి పిల్లలని ఈ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే చేర్పించాలని ఈ సందర్భంగా గ్రామ ప్రజలను కోరారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు అందజేశారు విద్యార్థులకు వీరు చేతుల మీదుగా అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందు నాయక్, సి ఆర్ పి సైదులు వార్డు మెంబర్స్ పట్టేటి సునీత ఎర్రం సీత ఆవుల దొడ్డి గంగ నరసింహారావు గ్రామ కార్యదర్శి సైదులు ఫీల్డ్ అసిస్టెంట్ రవిబాబు, పెద్ద కాశయ్య గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ - ముస్లిం ఐక్యతకు ప్రతీకగా పీర్ల పండుగ



హుజూర్ నగర్, జూన్, 17, (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్‌నగర్ పట్టణంలో హిందూ--ముస్లిం ఐక్యతకు ప్రతీకగా నిర్వహించే మొహర్రం (పీర్ల )పండుగకు ప్రముఖ విలేఖరి, చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్, ఈనాడు నరేందర్ రెడ్డి కి వాయిస్ టుడే విలేఖరి రవికి పీర్ల ముజావర్ షేక్ సైదా,19వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వల్లపు దాసు కృష్ణ గౌడ్ పీర్లపండుగ ఆహ్వాన పత్రికను మరియు కరపత్రికను అందించి ఆహ్వానించడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనాదిగా తరతరాలుగా హిందూ--ముస్లింలు ఐక్యంగా జరుపుకుంటున్న పీర్ల పండుగకు తమను ఆహ్వానించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. జిల్లాలోనే అత్యంత ఘనంగా నిర్వహించే ఈ పండుగను విజయవంతంగా నిర్వహిస్తున్న షేక్ సైదా గారిని అభినందిస్తూ, తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రముఖులు, అధికారులు, మత పెద్దలు, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులను వ్యక్తిగతంగా ఆహ్వానించి పీర్ల పండుగను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు ముజావర్ షేక్ సైదా అన్నారు.



# కలెక్టర్, ఎమ్మెల్యే బొజ్జల చేతుల మీదుగా విత్తన గుళికల తయారీ



శ్రీకాళహస్తి,జూన్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చొరవ చూపారు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, స్థానిక వ్యవసాయాధికారులతో కలిసి ఆయన నిర్వహిస్తున్న కార్యక్రమాల ముఖ్య ఉద్దేశాలు ప్రకృతి వ్యవసాయం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి జిల్లా కలెక్టర్ వేంకటేశ్వర్ వేదం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ రైతు పొలాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన ప్రకృతి వ్యవసాయం రైతులకు లాభదాయకం జిల్లా కలెక్టర్ డా. ఎస్. వేంకటేశ్వర్ ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తృతంగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను అందించే ప్రకృతి వ్యవసాయ విధానాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సూచించారు. శ్రీకాళహస్తి మండలం వేదం గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు ఎ. పుష్ప కు చెందిన మూడు ఎకరాల వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంలో కీలకమైన విత్తన గుళికల తయారీ విధానం, దాని ప్రయోజనాలు, తయారీ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ స్వయంగా ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, బూడిద మరియు విత్తనాలను కలిపి విత్తన గుళికలను తయారు చేశారు. అనంతరం రైతు పుష్ప పొలంలో విత్తన గుళికలను బ్రాడ్‌కాస్టింగ్ పద్ధతిలో చల్లి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రత్యక్షంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా రైతు పుష్పతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ పశుగ్రాసం లభ్యత, నేల సారం పెంపు, ప్రకృతి వ్యవసాయం ద్వారా ఉత్పత్తి వ్యయాల తగ్గింపు, రైతులకు కలుగుతున్న ఆర్థిక ప్రయోజనాల పై ఆరా తీశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటునిస్తుందని పేర్కొన్నారు. అనంతరం యూరియా పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా ћూూ×మీా మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఎరువుల నిల్వల వివరాలను తెలుసుకోవాలని సూచించారు.అవసరమైన యూరియాను ముందస్తుగా యాప్ ద్వారా బుక్ చేసుకోవడం ద్వారా సమీప ఎరువుల దుకాణాలలో అందుబాటులో ఉన్న ఎరువులు పొందవచ్చని తెలిపారు. జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి మడక సహాయంతో క్రమ పద్ధతిలో వరుసల వారీగా విత్తనాలను జిల్లా కలెక్టర్ నాటారు. అనంతరం రైతు పుష్ప వరి పొలంలో జిల్లా కలెక్టర్, ఎంఎల్ఏ లు రైతులతో కలసి హ్యాండ్ ట్రాన్స్‌ప్లాంటర్ సహాయంతో వరి నాట్లు వేసి వ్యవసాయ పనులు నిర్వహించారు. రైతుల శ్రమను తగ్గించడంతో పాటు తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో నాట్లు వేయడానికి హ్యాండ్ ట్రాన్స్‌ప్లాంటర్ వంటి వ్యవసాయ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా ఖర్చులు తగ్గి ఉత్పాదకత పెరుగుతుందని ఎం ఎల్ ఏ పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాదరావు రైతులకు ћూూ×మీా మొబైల్ యాప్ వినియోగ విధానం, ఎరువుల బుకింగ్ ప్రక్రియ, యూరియా లభ్యతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు, శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాదరావు, జిల్లా అదనపు వ్యవసాయ సంచాలకులు ధనుంజయ రెడ్డి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం, ఏ.డి.ఏ. రమేష్ రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు సూర్యప్రకాశ్ రెడ్డి, వ్యవసాయ అధికారి మమత, అదనపు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పట్టాభిరెడ్డి, తహసీల్దార్, ఎంపీడీవోలు, ఏపీఓలు, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది, శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల ఇన్‌చార్జీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## విధ గ్రామాలలో పాఠ్య పుస్తకాల పంపిణి

రాయికల్ (వాయిస్ టుడే) : రాజనగర్‌లో రాయికల్ మండలంలోని రాజనగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గ్రామ సర్పంచ్ భారతపు రాజేష్ చేతుల మీదిగా పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఇట్టి సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాలను జాగ్రత్తగా ఉపయోగించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. ప్రధానోపాధ్యాయుడు కిరణ్ కుమార్.గ్రామ కార్యదర్శి రాజకుమార్,ఉప సర్పంచ్ గుగ్లోతు శ్రీనివాస్,ఫీల్డ్ అసిస్టెంట్ రాజేందర్, అంగన్‌వాడీ టీచర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భూపతిపూర్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపతిపూర్‌లో చదువుతున్న విద్యార్థులకు గ్రామ సర్పంచ్ శ్రీమతి గుర్రం భావన చేతుల మీదుగా పంపిణీ చేశారు ఇట్టి సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో సాధించిన ఫలితాలను స్ఫూర్తిగా తీసుకొని ఇంకా మంచి ఫలితాలు సాధించాలని ,ఉపాధ్యాయుల సేవలను 100శాతం ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ మూగల సంజీవ చారిఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు బొల్లె చిన్నయ్య ఉపాధ్యాయులు సత్యనారాయణ, సహబజ్ హుస్సేన్, వేణు గోపాల్, సురేష్, కమారుద్దీన్, రాజగోపాల్, పుష్పలత, భవాని, శైలజ, వంశీధర్ రావు, తదితరులు పాల్గొన్నారు. ఇటిక్యాలల్లో ఇటిక్యాల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్‌ను గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, జిల్లా ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి తదితరులు పంపిణీ చేశారు.



## పాఠశాల విద్యార్థులకు స్టీల్ ప్లేట్స్ వితరణ

రాయికల్ మండలం ఆలూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ పాఠశాల చదువుతున్న విద్యార్థులకు సరిపడ మధ్యాహ్నం భోజనం స్టీల్ ప్లేట్స్ ను మండల విద్యాధికారి రాఘవులు చేతుల మీదిగా పంపిణి చేసారు ఇట్టి సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతు పాఠశాల అభివృద్ధికి మరింత మంది దాతలు ముందుకు రావాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లాల స్వామి, మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి, ఎండీ భాష, నల్లాల శేఖర్, చిలుక సంజీవ్, ఉపాధ్యాయులు లక్ష్మణ్, రమేష్, నరహరి, వినోద్ అభినందనలు తెలిపారు.



## ఎన్నికల విధులపై అవగాహన సందస్సు : తాసిల్దార్ సురేష్

మహబూబ్నగర్ జిల్లా జూన్ 17 (వాయిస్ టుడే) : జడ్చర్ల /నవాబ్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం బి ఎల్ఓలు, బిఎల్ ఏలు, సూపర్‌వైజర్లు, జిపిఓలు, డిఎల్ఎంటి/ఏఎల్ఎంటి లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మార్వో సురేష్ ఎంపీడీవో జయరాం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు ఓటర్ల జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులు, సవరణలు, ఫారం-6, 7, 8 ప్రక్రియలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఓటర్ల జాబితాను పక్కాగా రూపొందించాలని ఎంపీడీవో జయరాం,తహసిల్దార్ సురేశ్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.




## నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

### తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్

ఝరాసంగం జూన్17 (వాయిస్ టుడే) : కోహీర్ పట్టణంలో నూతనంగా ప్రారంభమైన షహీన్ ఫ్యూచర్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి పాఠశాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మొహమ్మద్ తన్వీర్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉత్తమ విలువలను అందించే విద్యాసంస్థలు సమాజ అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. విద్యా రంగంలో షహీన్ గ్రూప్ అందిస్తున్న సేవలను అభినందిస్తూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి, పట్టుదలతో విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్లా, హనాన్ జావిద్, మాజీ ఎంపీటీసీ కుతుబుద్దీన్, బీజే సందీప్, పాఠశాల యాజమాన్య ప్రతినిధులు, విద్యావేత్తలు, తల్లిదండ్రులు. పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
గురువారం 18 జూన్ 2026



## మెట్‌పల్లి లిమ్రా గార్డెన్స్‌లో ఘనంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జగిత్యాల జిల్లా నిర్మాణ మహాసభ

**ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు మారగోని ప్రవీణ్ కుమార్**

**ప్రతి భవన నిర్మాణ కార్మికుడు లేబర్ కార్డు పొందాలి.**

**కార్మిక హక్కులు,సంక్షేమ పథకాల అమలుపై నేతల కీలక చర్చ.**

మెటుపల్లి వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జూన్ 17: మెట్‌పల్లి పట్టణంలోని లిమ్రా గార్డెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం జగిత్యాల జిల్లా నిర్మాణ మహాసభ ఘనంగా నిర్వహించబడింది. ఈ మహాసభకు జిల్లా అధ్యక్షుడు ఏశమేని గణేష్, అధ్యక్షత వహించగ,ప్రధాన కార్యదర్శి రామిల్ల రాంబాబు సెక్రటరీ రిపోర్ట్ ప్రవేశపెట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారగోని ప్రవీణ్ కుమార్ ముందుగా పతాక ఆవిష్కరణ చేసి కార్యక్రమాన్ని సభను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా,సిపిఐ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్న విశ్వనాథం, రాష్ట్ర సహాయ కార్యదర్శి , జిల్లా ఇంచార్జి కడారి రాములు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు, ప్రధాన కార్యదర్శి ఎం.డి. ముక్రం తదితరులు హాజరై కార్మికుల సమస్యలపై విస్తృతంగా మాట్లాడారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మారగోని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి భవన నిర్మాణ కార్మికుడు తప్పనిసరిగా లేబర్ కార్డు పొందాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే 60 ఏళ్లు పైబడిన కార్మికులకు నెలకు రూ.6,000 పెన్షన్ అమలు చేయాలని, మ్యారేజ్ గిఫ్ట్, బర్త్ క్లెయిమ్, డెత్ క్లెయిమ్ వంటి సంక్షేమ పథకాలను త్వరితగతిన విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



అదేవిధంగా కార్మికుల వేతనాలు సకాలంలో చెల్లింపు, పనిస్థలాల్లో భద్రతా ప్రమాణాల అమలు, ప్రమాద భీమా సౌకర్యాల పెంపు, ఇఎస్ఐ సౌకర్యాల విస్తరణ, అలాగే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా నిధుల పారదర్శక వినియోగం వంటి అంశాలపై కూడా నేతలు కార్మికులకు మౌలిక సదుపాయాలు,ఆరోగ్య భద్రత, శిక్షణ కార్యక్రమాలు,సంక్షేమ పథకాల అమలులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సమావేశంలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమనికి,ఏఐటీయూసీ నాయకులు ఎండి ఉస్మాన్, మేడిశెట్టి కిరణ్ కుమార్ మామిడి రాజన్న,హనుమంతు, ఉపాధ్యక్షుడు గద్దల బాలరాజ్, బిజినపల్లి మనోహర్,మాతంగి శ్రావణ్,చౌదరి శివకుమార్, బజరంగ్,సంజీవ్,దప్పు శీను, నల్ల రాజయ్య, శ్రీను,ఊదాల రాకేష్,భీమనాతి విజయ్,ఆరేపల్లి గంగాధర్,లతోపాటు,పదకొండు మండలాల ప్రతినిధులు సుమారు 200మంది, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల సాకారం



భద్రాచలం: ఇందిరమ్మ ఇళ్ల పథకంతో రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం భద్రాచలం ఏఎంసీ కాలనీలో కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## కలిసి కదిలారు.. బడిని బతికించారు



ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ఇల్లంతకుంటబీ సర్కారు బడుల బలోపేతానికి ఆ గ్రామస్థులంగా ఏకతాటిపై నిలిచారు. ఉన్న ఊరిలోని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచుకోవాలని నిర్ణయించారు.. అనుకున్నదే తడువుగా కార్యాచరణ ప్రణాళిక అమలు పర్చేందుకు ముందడుగు వేశారు. గ్రామస్థులు, పంచాయతీ పాలకవర్గం సమష్టి కృషితో సర్కారు బడులు ప్రాణం పోసుకుంటున్నాయి..

ప్రభుత్వ బడులకు పిల్లలను పంపించే కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో తొలి ప్రాధాన్యత ఇవ్వడానికి పంచాయతీ పాలకవర్గం నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచి కాతా మల్లేశం తెలిపారు. బుధవారం ఇల్లంతకుంట మండలంలోని రేపాక గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించేలా కలిసికట్టుగా నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచి తెలిపారు. ప్రైవేటు పాఠశాలల వాహనాలను రానివ్వమని తీర్మానం చేసి హెచ్‌ఎంకు అందజేశారు. ఉప సర్పంచి కోదాని మహేశ్, హెచ్‌ఎం రేవతి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామస్థులు గురువారం ప్రైవేటు పాఠశాలల బస్సులను అడ్డుకున్నారు. సర్పంచి బాలరాజు నర్సాగౌడ్ ఆధ్వర్యంలో సమావేశమై ప్రభుత్వ పాఠశాలను కాపాడుతూ, విద్యార్థుల సంఖ్యను పెంచడంతోపాటు మెరుగైన వసతుల కల్పన విషయమై చర్చించారు. ప్రైవేటు విద్యా సంస్థల వాహనాలను గ్రామంలోనికి రానివ్వమని తీర్మానం చేశారు. బడిలో వసతుల కల్పనకు కృషిచేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఉపసర్పంచి రాజు, వార్డు సభ్యులు శ్రీనివాస్, దయాకర్‌రెడ్డి, జి.శ్రీనివాస్, వేణుగోపాల్‌రెడ్డి, చరణ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# గన్నవరంలో ఘనంగా కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన విజయోత్సవ సభ





కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): అభివృద్ధి, సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం రెండు కళ్లుగా భావిస్తూ ముందుకు సాగుతోందని గౌడ కార్పొరేషన్ చైర్మన్, కృష్ణ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి, గన్నవరం నియోజకవర్గ పరిశీలకులు ఆకుల జయసత్య పేర్కొన్నారు. గన్నవరం రోటరీ క్లబ్‌లో బుధవారం కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన సందర్భంగా విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన కూటమి నాయకులు ప్రభుత్వ రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీరంకి గురుమూర్తి, ఆకుల జయసత్య హాజరుకాగా, జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు నాయకత్వంలో రెండేళ్లలో రూ.1,308 కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చిన ఆయన నియోజకవర్గ ప్రజల బంగారు భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, గత ప్రభుత్వ హయాంలో వెయ్యి కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు మాత్రమే నిర్మించగా, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రెండేళ్లలోనే ఏడు వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు నిర్మించినట్లు వివరించారు. అలాగే 2014--19 మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో పది వేల కిలోమీటర్ల రోడ్లు నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ చేపట్టినట్లు తెలిపారు. గతంలో చంద్రబాబు నాయుడు 12 డీఎస్సీల ద్వారా 96 వేల మందికి ఉద్యోగాలు కల్పించారని, ప్రస్తుతం వేల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేయనున్నట్లు చెప్పారు. అలాగే రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువచ్చి సుమారు 23 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రంలోని వ్యవస్థలను దెబ్బతీసి అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించారు. అమర్నాథ్ ఘటనను ప్రస్తావిస్తూ, గత పాలనలో దళితులు, బడుగు, బలహీన వర్గాలకు తగిన రక్షణ లభించలేదని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనలు, మంత్రి నారా లోకేష్ చొరవ, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని గురుమూర్తి ధీమా వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడం, అమరావతి రాజధాని నిర్మాణాన్ని వేగవంతం చేయడం, రాబోయే తరాలకు బలమైన ఆంధ్రప్రదేశ్‌ను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మచిలీపట్నం పార్లమెంట్ కమిటీ అధ్యక్షులు వీరంకి గురుమూర్తి, నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్, బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, నియోజకవర్గ టీడీపీ పరిశీలకురాలు ఆకుల జయసత్య, రాష్ట్ర టిడిపి కార్యదర్శి మూల్పురి సాయి కళ్యాణి, గన్నవరం నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, టిడిపి సీనియర్ నాయకులు చిరుమామిళ్ల సూర్యం, దొంతు చిన్నా, వేములపల్లి శ్రీనివాసరావు, దయాల రాజేశ్వరరావు, గొడ్డళ్ల చిన్న రామారావు, కొలుసు రవీంద్ర, ఆళ్ల వెంకట గోపాలకృష్ణ, గుజ్జర్లపూడి బాబూరావు, జాస్తి శ్రీధర్, కంభంపాటి లక్ష్మీ నరసమ్మ, జొన్నలగడ్డ సుధాకర్, బోడపాటి రవి, కొసరాజు సాయి, బుస్సే నాగప్రసాద్, కుందేటి చంద్రశేఖర్, మేడేపల్లి రమ, మేకల స్వాతి, నీలం అశోక్, నబిగాని కొండయ్య, కొల్లా ఆనంద్, అన్నే హరికృష్ణ, తంగిరాల శ్రీనివాసరావు, కలపాల కుమార్, కొల్లూరు చంద్రకాంత్, చిన్నాల లక్ష్మీనారాయణ, కర్రా ప్రసాద్ పాల్, మొవ్వ వేణుగోపాల్, కొమ్మారెడ్డి రాజేష్, అరికట్ల రవి, చింతల వెంకట అప్పారావు, తుమ్మల లత, చల్లగుల్ల సందీప్, మోదుగుమూడి సత్యనారాయణ, పరుచూరి నరేష్, పాలడుగు మల్లికార్జునరావు, గంపా శ్రీనివాసరావు, కొండేటి వెంకటరత్నం, పోలిశెట్టి రమణ, సర్నాల బాలాజీ మరియు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



## కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ

భద్రాద్రి: జిల్లా ఆర్మడ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వర్తించిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ రాజ్ మహమూద్ అనారోగ్యంతో ఇటీవల మరణించారు. బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో రూ.లక్ష చెక్కును రాజు కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మరణించిన పోలీసుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.

## వైరా అభివృద్ధికి కృషి చేస్తా



ఏన్కూరు: స్తంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(సుడా) నిధులతో వైరా నియోజకవర్గంలో అవసరమైన ప్రాంతాల్లో అభివృద్ధికి కృషి చేస్తానని సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అన్నారు. తన సొంత గ్రామమైన వైరాలో ఆయనకు అభినందన సభ ఏర్పాటు చేశారు. తొలుత వైరా శివారులో ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్, డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, హస్త కళల ఛైర్మన్ నాయుడు సత్యంతో పాటు కాంగ్రెస్ నాయకులు భారీ ర్యాలీతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. సర్పంచ్‌గా వైరాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశానని అదే స్ఫూర్తితో సుడా నిధులతో అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ నిబద్ధతతో పని చేశానని గుర్తు చేశారు. పార్టీని నమ్ముకొని ముందుకు సాగే కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందని అన్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకారంతో పార్టీలో తనకు అనేక పదవులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక ఛైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, కాంగ్రెస్ డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాప మురళీకృష్ణ, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# హోంమంత్రి అనితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన గుడివాడ అమర్నాథ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

**తెలుగుమహిళ నాయకురాలు మేడేపల్లి రమ**




గన్నవరం, కృష్ణా జిల్లా:(వాయిస్ టుడే): రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత గారిపై వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలను నిరసిస్తూ గన్నవరం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గన్నవరం నియోజకవర్గ తెలుగుమహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గన్నవరం నియోజకవర్గ తెలుగుమహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమ మాట్లాడుతూ, ఒక దళిత మహిళగా, రాష్ట్ర హోంమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న వంగలపూడి అనిత గారి వ్యక్తిగత అలంకరణ గురించి మాట్లాడటం గుడివాడ అమర్నాథ్ సంస్కారహీనతకు నిదర్శనమని విమర్శించారు. మహిళలను కించపరచడం, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం వైసీపీ నాయకులకు అలవాటుగా మారిందని అన్నారు. రాష్ట్ర ప్రజలు వైసీపీ నాయకుల మహిళా వ్యతిరేక ధోరణిని గమనిస్తున్నారని పేర్కొన్నారు. హోంమంత్రి అనిత గారిపై చేసిన అవమానకర వ్యాఖ్యలకు గుడివాడ అమర్నాథ్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో తెలుగుమహిళ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

గన్నవరం మండల తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి జాస్తి రేణుక మాట్లాడుతూ, ఒక మహిళ వ్యక్తిగత అలంకరణను లక్ష్యంగా చేసుకుని విమర్శించడం మహిళా సమాజాన్ని అవమానించడమేనని అన్నారు. రాష్ట్రంలో మహిళల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న హోంమంత్రి అనిత గారిపై వ్యక్తిగత విమర్శలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మహిళల పట్ల వైసీపీ నాయకుల నిజమైన వైఖరి గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యల ద్వారా మరోసారి బయటపడిందని విమర్శించారు. చేసిన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలని, మహిళలను కించపరిచే వ్యాఖ్యలను తెలుగుమహిళ ఎట్టి పరిస్థితుల్లో సహించదని స్పష్టం చేశారు. ఉంగుటూరు మండల తెలుగుమహిళా అధ్యక్షురాలు తుమ్మల లత మాట్లాడుతూ, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత గారి వ్యక్తిగత అలంకరణను లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేయడం మహిళా సమాజాన్ని అవమానించడమేనని అన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల కోసం అహర్నిశలు పనిచేస్తున్న ఒక మహిళా మంత్రిపై వ్యక్తిగత విమర్శలు చేయడం గుడివాడ అమర్నాథ్ రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారు. మహిళల పట్ల గౌరవం లేని వైసీపీ నాయకులు మహిళా సాధికారత గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. గుడివాడ అమర్నాథ్ వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని హోంమంత్రి వంగలపూడి అనిత గారికి, రాష్ట్ర మహిళా లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గుడివాడ అమర్నాథ్ తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పకపోతే రాష్ట్రవ్యాప్తంగా తెలుగుమహిళ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టి తగిన గుణపాఠం చెబుతామని మహిళా నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ తెలుగుమహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమ, గన్నవరం మండల తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి జాస్తి రేణుక, ఉంగుటూరు మండల తెలుగుమహిళా అధ్యక్షురాలు తుమ్మల లత, ఉంగుటూరు మండల తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి గుడ్డేటి సుమతి, అన్నే భారతలక్ష్మి, బి. కవిత, ఏ. రాజేశ్వరి, కె. కావ్య, లత, పొట్లూరి భువనేశ్వరి, ఆర్. ధనలక్ష్మి తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**